# UNIVERSAL MEDIA

## *OY!*

## I HALF

Sc.1 Beach, Vizag Ext/Eve

Beachలో open చేస్తే...

సూర్యుడు అస్తమించడానికి తయారుగావున్నాడు.
అస్తమిస్తున్న సూర్యుడి వైపు చూస్తూ ఇసుకలో
కూర్చుని వున్నాడు ఉదయ్.
చాలా calmగా కనిపిస్తున్నాడు.
ఆ ప్రశాంతతలో సముద్రపు అలల హోరు తప్ప
మరే శబ్దమూ వినిపించట్లేదు.

Out Block లోంచి... voice: ఓయ్...

అంటూ ఒక అమ్మాయి అరుపు వినిపించింది.
ఉదయ్ తిరిగి చూశాడు..
అతని కళ్లు ఎవరికోసమో వెతికాయి..
మెల్లగా తల తిప్పి ఓ పక్కకి చూశాడు..

కొద్ది దూరంలో.. చిన్నపాప: advance happy new year..!

అంటూ ఎవరినో wish చేస్తూ కనిపించింది.

దూరంలో celebration atmosphere
కనిపిస్తోంది.
'Welcome 2009' అని రాసున్న
board మీద వెలుగుతున్న bulbsని ఒకతను
check చేస్తున్నాడు..

slowగా తిరిగి camera lensలోకి చూస్తూ...

ఉదయ్: celebrations.. సంబరాలు...
ఇవి జరుపుకోవడానికి రకరకాల కారణాలు..
ఎన్నో సందర్భాలు..
ముఖ్యంగా పుట్టినరోజులు..
new year అనేది అందరూ జరుపుకునే
public birthday..
ప్రతి చిన్న విషయాన్ని celebrate చేసుకునే నేను
new yearని చాలా grandగా జరుపుకునేవాణ్ణి..
ఎందుకంటే january first నా birthday..
new year రోజు birthday వుంటే చాలా
lucky అంటారు..

చిన్న pause...

కానీ పోయిన సంవత్సరం నుంచి
పుట్టినరోజు celebrate చేసుకోవడం మానేశాను...

sunset అయింది...

transition...

sunrise అయింది

-cut to-

Sc.2 Hotel Room Int-Ext/Mor

(Shanghai & Hyderabad)

'December 25, 2006' అన్న dateతో
వున్న alarm మోగింది...
అమ్మాయి చేయి off చేసింది..

సంధ్య లేచి అరచెయ్యి చూసుకుని out
అయింది...

ఉదయ్ మంచం మీద కదలకుండా అలాగే
పడుకుని వున్నాడు...

సంధ్య కిటికీ open చేసింది.

Light ఉదయ్ మీద పడి చిరాగ్గా ఫీలై..
మళ్ళీ ముసుగు కప్పుకుని పడుకున్నాడు.

సంధ్య water తాగి..
TVలో classical music programme
పెట్టింది..

ఉదయ్ disturb అయ్యాడు..
బద్ధకంగా లేచి hangover avoid చేయడానికి
మందు గ్లాసులో 30 ml పోసి తాగాడు.

సంధ్య కిటికీ దగ్గర breathing exercise
చేస్తోంది

ఉదయ్ సిగరెట్ అంటించి దమ్ము లాగి..
toiletలోకి వెళ్ళాడు..door openగానే వుంది

సంధ్య neat గా bedsheets మడతపెట్టింది..
suitcaseలోంచి dress తీసి బయటపెట్టింది.

Openగా వున్న bathroomలోంచి flush sound
వినిపించింది..ఉదయ్ brushతో బయటికొచ్చాడు

సంధ్య bathroom mirror దగ్గర
ఎంటరయ్యి.. tapలో hot water తిప్పింది..
mirrorలో వున్న ఆమె face మీద
vapour form అయ్యి cover అయ్యింది.

చెయ్యి వచ్చి అద్దం తుడిచింది. అందులో
ఉదయ్ రివీలయ్యాడు.

తలకు టవల్‌తో..సంధ్య దేవుడి ముందు
నిలబడి పూజ చేస్తూ..గంట కొడుతోంది.

స్నానం చేస్తున్న ఉదయ్, తెరిచి వున్న
bathroom doorని bangతో close చేశాడు.

సంధ్య పద్ధతిగా టిఫిన్ తింటోంది.

ఉదయ్ semi-nudeగా బయటికొచ్చి
cupboard లోంచి dress తీస్తూ కొన్ని
carelessగా పడేస్తున్నాడు.

సంధ్య పేపర్స్ తీసుకుని బయల్దేరింది.

ఉదయ్ హడావుడిగా shirt tuck చేసుకుంటూ
గబగబా sandwiches తింటున్నాడు.

సంధ్య లోపలినుంచి బయటికెళ్లడానికి door తీసింది.

ఉదయ్ doorలోంచి బయటికొచ్చాడు...

సంధ్య బయటికొచ్చి door lock చేసింది..

ఉదయ్ shot extend చేస్తే Shanghai అని రివీలయింది..

సంధ్య shot extend చేస్తే Hyderabad అని రివీలయింది..

ఉదయ్ Shanghaiలో వున్న హోటల్లోంచి బయటికొచ్చాడు.

సంధ్య Hyderabadలో వున్న హోటల్లోంచి బయటికొచ్చింది.

**ఈ Montages మీద Supersలో Main Cast/Crew Credits వచ్చాయి.**

-cut to-

Sc. 3 Bridge/China Ext/Day

Beautiful Landscapeని చూస్తూ
ఉదయ్, అతని ఫ్రెండ్స్.. ముగ్గురు అమ్మాయిలు,
ఒక అబ్బాయి రివీలయ్యారు..
వీళ్ళ పక్కనే ఒక Kenyan తాళ్ళు కడుతున్నాడు..

| | | |
|---|---|---|
| Landscapeని చూస్తూ.. | ఉదయ్: | Amazing! |
| | అమ్మాయి1: | Beautifulగా వుంది కదా.. |
| | అబ్బాయి: | అయితే ఇంకో four days ఇక్కడే వుండొచ్చుకదరా.. |
| | ఉదయ్: | no way..ఈ రోజే వెళ్ళిపోతా.. |
| | అమ్మాయి 2: | ఏ..బాగుందిగా place.. |
| | ఉదయ్: | ఎప్పుడూ ఇలాగే వుంటుందన్న guarantee వుందా? |
| అందర్నీ address చేస్తూ casualగా... | | ఎండ రావొచ్చు.. light పోవచ్చు..<br>వాన రావొచ్చు.. ఏమైనా జరగొచ్చు..<br>అప్పుడు ఇదే feeling వుంటుందన్న<br>guarantee లేదు..<br>అలా జరిగి ఈ placeని hate చేస్తూ<br>వెళ్ళడం కంటే love చేస్తున్నప్పుడు<br>వెళ్ళిపోతే better కదా...<br>ఈ short and sweet moments చాలురా..<br>let's celebrate... |

Kenyan: సెహరీ..

ఉదయ్ అర్ధం కానట్టు
రియాక్టయ్యాడు..

ఉదయ్‌ని చూస్తూ..

Kenyan: సెహరీ... celebration...

నవ్వుతూ...

ఉదయ్: సెహరీ..

అంటూ దూకాడు..

రివీల్ చేస్తే ఉదయ్ Bungee jump
చేస్తున్నాడు...

**LEAD TO SONG**

Sc. 4 | Different Locations | Ext/Day

(Shanghai & Hyderabad)

**సాంగ్-1.**

ఉదయ్ చాలా energeticగా Sky Diving,
Bungee Jumping లాంటి adventure sports
ఆడుతున్నాడు.

సంధ్య చాలా soft & homely..
specs వేసుకునివుంది...
ఒక చిన్న రోడ్డు cross చేయడానికి కూడా పది సార్లు
అటుయిటు చూస్తుంది.

ఉదయ్ చాలా rashగా drive చేస్తున్నాడు.
అతనికి చావంటే భయం లేదన్న సంగతి అతని
కళ్లలో తెలుస్తోంది.

లాయర్ ఆఫీస్‌లో...
లాయర్ P.A., యింకొందరు staff
టి.వి.లో క్రికెట్ మ్యాచ్ చూస్తూ enjoy చేస్తున్నారు...
సంధ్య enter అయింది...
అరుస్తున్న వాళ్ళు ఆగిపోయి..
ఎవరి పన్లలో వాళ్ళు కూర్చున్నారు...

సంధ్యతో... P.A. లాయర్ గారు యివాళ రారండి...

సంధ్య రియాక్షన్...

సంధ్య desertedగా వున్న placeలో lonelyగా
కూర్చుని వుంది...

ఉదయ్ చుట్టూ youngsters..boys & girls
వున్నారు...సరదాగా వున్నారు..

వెనక కూర్చుని auto driverని slowగా వెళ్లమంటూ
control చేస్తుంది సంధ్య.

Plastic items అమ్మే shop లో..
బకెట్‌ని నేల మీద కొడుతూ..

| | | |
|---|---|---|
| | షాప్‌వాడు | అన్‌బ్రేకబుల్ మేడమ్..తీస్కోండి మేడమ్.. |
| బకెట్ కొంటూ షాప్‌వాడితో... | సంధ్య | ఇది నిజంగా అన్‌బ్రేకబులా? |
| | షాప్‌వాడు | హండ్రడ్ పర్సంట్ గ్యారంటీ మేడమ్.. |

బకెట్‌ని కింద పడేసి చూపించాడు..
సంధ్య satisfy అయ్యి డబ్బులిచ్చి బకెట్
తీసుకుంది..

| | | |
|---|---|---|
| లాయర్ P.A.తో.. | సంధ్య | thirty first కల్లా వైజాగ్‌లో వుండాలండి.. |
| ఫోన్లో ఎవరితోనో.. | ఉదయ్ | i just can't wait..<br>నేను thirty first కల్లా హైదరాబాద్‌లో వుండాలి.. |

ఉదయ్ five star hotelలో... పెద్ద టేబుల్
దగ్గర కూర్చుని lavish lunch చేస్తున్నాడు..

సంధ్య ఆంధ్రా హోటల్లో అరిటాకు
మీద పద్ధతిగా ఆంధ్రా భోజనం చేస్తోంది...
ముద్ద కళ్ళకద్దుకుని తినింది..

Railway reservation officeలోంచి...
సంధ్య train ticket check చేసుకుంటూ
బయటికొచ్చింది..
టికెట్ మీద 30 December, 2006,
Hyderabad to Vizag..
అని వుంది...

ఉదయ్ flight tickets తీసుకున్నాడు..
టికెట్ మీద 30 December, 2006,
Shanghai to Hyderabad..
అని వుంది..

-cut to-

Sc.5 Begumpet Airport Int-Ext/Eve

Song end**లో..**
ఉదయ్ ఎక్కిన flight land అయ్యింది.
ఆటోలో సంధ్య ఎయిర్‌పోర్ట్ ముందు ఆగింది.
సంధ్య ఆటో దిగగానే ఒక marketing executive
ఆమె దగ్గరికొచ్చి ఒక investment
pamphlet యిచ్చాడు...

అది చదువుతూ..

సంధ్య: ఇప్పుడు వెయ్యి రూపాయలు invest చేస్తే..
పదేళ్లలో five lakhs అవుతుందా...

Exec. అవును madam...

సంధ్య నలభై ఏళ్ళలో ఎంతవుతుంది?

executive షాకయ్యాడు...

సంధ్య scheme బావుంది కానీ, పదేళ్లు చాలా తక్కువ
time...retirement plans లాంటివి
ఏవన్నా వుంటే కనుక్కుని పెట్టు..
నేను తర్వాత contact చేస్తాను..

అని pamphlet బ్యాగ్‌లో పెట్టుకుని..
ఎయిర్‌పోర్ట్‌లోకొచ్చి...time చూసుకుని,
phone boothలోకొచ్చి ఫోన్ dial
చేసింది.
luggage collect చేసుకుంటున్న ఉదయ్
ఫోన్ రింగయింది..

| | | |
|---|---|---|
| answer చేస్తూ.. | ఉదయ్: | hello... |
| | సంధ్య: | ఏయ్.. flight వచ్చేసిందా? |
| | ఉదయ్: | వచ్చి గంటయింది..అదిగో..<br>luggage కూడా తీసుకున్నాను..<br>అసలు నువ్వు ఎయిర్‌పోర్ట్‌కొచ్చావా?..<br>don't make me wait.. |
| | సంధ్య: | నేనేం కావాలని కాలయాపన చేశానా? |
| | ఉదయ్: | what? |
| | సంధ్య: | మరి.. ఈ డొక్కు హైదరాబాద్ trafficలో<br>పడి వచ్చేసరికి కాస్త ఆలస్యమైంది..<br>పైగా ఇక్కడ ఆటోవాళ్లంతా హిందీ మేళం..<br>నేను ఆగు ఆగు అంటే వాడు ఆగే ఆగే<br>అనుకుని ముందుకు తీసుకెళ్లి ఆపాడు. |
| | ఉదయ్: | ఏదో ఒకటి చెప్తావ్..fatso.. |
| | సంధ్య: | అలా పిలవకు నన్ను..నాకు చిరాకు.. |
| నవ్వేసి... | ఉదయ్: | ok..ok..entrance దగ్గరికి రా.. |

-cut to-

Sc.5A Airport Entrance Ext/Eve

సంధ్య చేయి ఊపి wish చేస్తోంది...
entrance దగ్గరికొస్తూ ఉదయ్ చేయి ఊపాడు..
రివీల్ చేస్తే ఉదయ్ సంధ్యని కాకుండా ఒక
sideలో వున్న కృష్ణుడు దగ్గరికొస్తూ..

ఉదయ్: hi mate...

అంటూ..
ఇద్దరూ wish చేసుకున్నారు..

ఉదయ్: ఏంట్రా.. సగమే వచ్చావ్.. మిగతా సగం ఏది

కృష్ణుడు: నిజంగా సన్నగా అయ్యానా బాబాయి..

ఉదయ్: నేనెప్పుడైనా నిజం చెప్పానా...fatso..

కొంచెం దూరంలోవున్న వాణి, సంధ్య పైకి
focus shift చేస్తే..

సంధ్య: అలా పిలవొద్దన్నానా...

వాణి: అలాగే పిలుస్తాను.. బామ్మ.. బామ్మ.. బామ్మ..

సంధ్య: తంతా పడేసి.. నేనేం బామ్మని కాను

ఒకడు వాణి దగ్గరికొచ్చి..

ఒకడు: bye vani...

వాణి: bye bye..! I'll call you later..ok..
bye bye..

O.B. ఒకడు: ok..

అతను వెళ్ళిపోయాడు..

సంధ్య: ఎవరతను?

వాణి: ఎవరో flightలో పక్కనే కూర్చున్నాడు..
బాగున్నాడు కదా అని మాట్లాడాను..
worst fellow..పెళ్ళయిందంట

సంధ్య: శివ శివా.. నీకు ముగ్గురు పిల్లలున్నారే..

వాణి: అందుకే నిన్ను బామ్మ అనేది.

wideలో ఉదయ్, కృష్ణుడు.. వాణి, సంధ్య
వేరువేరు directionsలో వెళ్లిపోయారు.

-cut to-

Sc.6 Roads/Car Ext/Eve

ఉదయ్, కృష్ణుడు Benzలో వెళ్తున్నారు.
convertible top open అయింది..

smsలు పంపిస్తూ..

ఉదయ్: gather at touch..8 pm..
for uday's new year
and birthday bash..send to all..

అని నొక్కాడు

ఉదయ్: రేయ్ గీత్‌ని పిలిచావు కదా..

కృష్ణుడు: అస్సలు గీత్ వద్దు బాబాయి..
మేమిద్దరం cut off.. తను నాతో
మాట్లాడట్లేదు..నువ్వు కూడా తనతో మాట్లాడొద్దు

అని చెబుతుండగానే ఉదయ్ dial
చేసేశాడు..

ఉదయ్: hi గీత్...hey babe..what's up ..
ఏంటీ.. మా వాడితో breakup అయ్యావా..
you are dating కిశోర్ now..
మరి రమ్యా..?!
కిశోర్, రమ్య డైవర్స్ కదా..
రమ్య అస్లాంతో వెళ్లిపోయిందా..
తన చెల్లి పూజ.. కూతురు పుట్టిందా..
మరి పెళ్లి?.. అయ్యిందా.. anyways...
నువ్వు కిశోర్‌తో రా...
ఇంతకీ.. మా వాడు ఎందుకు నచ్చలేదు?
really! ok..bye..

ఉదయ్ ఫోన్ కట్ చేయగానే

కృష్ణుడు: ఏవంటుందేంటి?

ఉదయ్: నువ్వెప్పుడైనా గీత్‌ని kiss చేయడానికి try చేశావా?

కృష్ణుడు: అమ్మ మీదొట్టురా.. నేనసలు..టచ్చే చేయలేదు..

ఉదయ్: అందుకే వదిలేసింది..

అని నవ్వేసి..

I like it..i like it a lot..
relationships అన్నీ short and sweetగానే వుండాల్రా..that's life..

-cut to-

| Sc. 6A | Roads/Auto | Ext/Eve |
|---|---|---|

సంధ్య, వాణి ఆటోలో వెళ్తున్నారు..

| | | |
|---|---|---|
| | సంధ్య: | మీ డొక్కు lawyer వల్ల నాకు train ticket loss తెల్సా... |
| | వాణి | యింక ఆ కేసు గురించి మర్చిపో.. నేను చూసుకుంటాను.. |
| | సంధ్య | ఏంటి చూసుకునేది...రేపు కోర్టుకి holiday.. |
| ఒక second ఆలోచించి.. | వాణి | అయితే night new year partyకి వెళ్దాం.. |
| సంధ్య కోపంగా చూసింది.. | | |
| | వాణి | నాకు తెలుసు నీకిలాంటివి యిష్టముండవు.. |
| | సంధ్య | మరి... |
| | వాణి | నేను నీకోసం bangalore నుంచి వచ్చాను కదా..నువ్వు నాకోసం పార్టీకి రాలేవా.. |
| ఇబ్బంది పడుతూ..irritationతో.. | సంధ్య: | అబ్బా.. నేను రాసుకోవాలే |
| | వాణి | ఫేస్ ప్యాకా..హెయిరాయిలా? |
| కోపంగా... | సంధ్య | diary... |

వాణి: lifeని ఎప్పుడు enjoy చేస్తావే..

సంధ్య: తొందరేముంది..ఇంత పెద్ద జీవితం

-cut to-

| Sc.6B | Roads, Car | Ext/Eve |
|---|---|---|

| | | |
|---|---|---|
| కార్లోవెళ్తూ.. | | |
| ఫోన్లో... | ఉదయ్: | ఇంత చిన్న lifeరా..party miss కాకు.. it's going to be amazing |
| ఫోన్ కట్ చేశాడు | | |
| Invitation యిస్తూ.. | కృష్ణుడు: | బాబాయి..జగన్‌కి personalగా invitation రాయి |
| Dash boardలో pen కోసం వెతికి.. | | |
| కోపంగా.. | ఉదయ్: | pen ఏదిరా.. |
| | కృష్ణుడు: | తిట్టకు తిట్టకు..stationery దగ్గర ఆపుతాను |

-cut to-

Sc. 7 Book Shop Ext/Eve

సంధ్య ముందు ఓ నాలుగు డైరీలున్నాయి..
షాపువాడు irritationతో వున్నాడు...
అయిదో డైరీని చూపిస్తూ...

సంధ్య: ఇలా కాదు..
కాయితం కాస్త దళసరిగా వుండాలి..
కవర్ కూడా మందంగా, దృఢంగా వుండాలి..

షాపువాడు: ఏందమ్మా.. ఒక్క సంవత్సరం రాసిపారేసే
దాని కోసం ఇంత లొల్లి లొల్లి చేస్తున్నావ్

సంధ్య: నీ లాగా ఈ డైరీని accounts కోసం
వాడను నేను...దీంట్లో రాసుకునే విషయాలు
అరవై ఏళ్ళ తర్వాత నాకు తీపి గుర్తులు...

డైరీ చూపిస్తూ..

అప్పటిదాకా పాడవకుండా వుండాలి కదా..

Benz కారొచ్చి ఆగింది..
కారు దిగి fastగా వచ్చాడు ఉదయ్..
షాప్‌వాడు తలగోక్కుంటూ ఉదయ్
దగ్గరికొచ్చాడు..

ఉదయ్ ఒక pen యివ్వండి..

pen చూపిస్తూ

షాపువాడు: ఇగో సార్..ఈ penకి gold nib వుంది..
తీన్ సాల్ guarantee

ఉదయ్ ఇది పెన్నా.. పెన్షన్ ప్లానా..
use and throw pen యివ్వు..

షాపువాడి రియాక్షన్...
అతను ఉదయ్‌కి మామూలు pen యిచ్చాడు..

సంధ్య డైరీ తీసుకుని డబ్బులు పెట్టింది..

Wide లో ఉదయ్, సంధ్య వేరు వేరు
directionsలో out అయ్యారు..
Last shot మీద music post అయ్యింది..

-cut to-

Sc.8. PUB Int/Night

Music continue అవుతుండగా...
వందల మంది అబ్బాయిలు, అమ్మాయిలు
Dance Floor మీద డాన్స్ చేస్తూ కనిపిస్తున్నారు.
చాలామంది విపరీతంగా మందు తాగుతున్నారు...
వాళ్ల మధ్య వున్న ఉదయ్ తన ఫ్రెండ్స్‌తో
(ఎక్కువగా అమ్మాయిలే) తెగ enjoy చేస్తున్నాడు.
డాన్స్ చేస్తున్న గుంపులో వాణి కూడా వుంది.
అందరు chorusలో గట్టిగా '5, 4, 3, 2, 1...'
అని అరుస్తున్నారు.
సరిగ్గా పన్నెండవ్వగానే అందరు ఒక్కసారిగా
'Happy New Year' అని గట్టిగా అరిచారు.
ఒకళ్లనొకళ్లు wish చేసుకుంటున్నారు.
ఉదయ్ ఫ్రెండ్స్ అతని చుట్టూ చేరి
'Happy Birthday' అని wish చేశారు.
ఉదయ్ షాంపేన్ బాటిల్ ఓపెన్ చేసి...
గ్లాసుల్లో పోసి అందరికీ యిస్తున్నాడు..

అందరు ఫ్రెండ్స్‌తో..

కృష్ణుడు: guys..వీడికి బర్త్‌డే bumps యివ్వాలి..
ఇరవై రెండు..

ఉదయ్: time లేదురా..వేరే పార్టీకెళ్లాలి

ఫ్రెండ్స్: atleast three రా...

ఉదయ్: ok...

ఫ్రెండ్స్ అతన్ని ఎత్తి గాల్లోకి ఎగరేశారు.
ఉదయ్ గాల్లో ఎగురుతూ పైకెళ్ళి కిందికొచ్చి
వాళ్ళ చేతుల్లో పడ్డాడు..

ఫ్రెండ్స్: జోర్ లగాకే హైస్సా...

అంటూ అతన్ని ఎత్తి గాల్లోకి ఎగరేశారు.
ఉదయ్ మరికొంచెం పైకెళ్ళి కిందికొచ్చి
వాళ్ళ చేతుల్లో పడ్డాడు..

ఫ్రెండ్స్: దమ్ లగాకే హైస్సా...

అంటూ బలంగా విసిరారు..
ఈసారి మరింత పైకి వెళ్ళాడు ఉదయ్..
అలా వెళ్ళి తిరిగి పడుతున్నప్పుడు..
వాళ్ళు విసిరిన forceకి ఉదయ్ తలతో పాటు
body కొంచెం పక్కకి తిరిగింది..
కిందికి వస్తున్న ఉదయ్‌కి పై floorలో
corner table దగ్గర కూర్చున్న సంధ్య కనిపించింది..
సంధ్య చుడీదార్ వేసుకుని వుంది..
డైరీ రాసుకుంటోంది..
ఆమె చుట్టూరా ఎటు చూసినా.. ఏ అమ్మాయిని
చూసినా.. Middies..Skirts..Jeans లాంటి
modern dressesలోనే వున్నారు..
ఆ తేడా ఉదయ్ కళ్ళకి కొట్టొచ్చినట్టు కనిపించింది..
ఉదయ్ కిందనున్న వాళ్ళ చేతుల్లో పడ్డాడు..
వాళ్ళు ఉదయ్‌ని కిందికి దింపారు..

ఉదయ్: ఏంట్రా ఆపేశారు...

confuse అయ్యి..

కృష్ణుడు: నువ్వే కదా only three అన్నావ్

ఉదయ్: ఆ..అంటే...
మొత్తం complete చేయండ్రా

ఫ్రెండ్స్ రియాక్షన్స్..

ఫ్రెండ్స్: four...

అంటూ మళ్లీ bumps start చేశారు..
ఉదయ్ గాల్లో ఎగురుతూ సంధ్యని చూస్తున్నాడు...
high speed shots..
ఈసారి సంధ్య కనిపించలేదు...

ఉదయ్: రేయ్...రేయ్...రేయ్...ఆపండి...

ఫ్రెండ్: సెవనే అయ్యాయిరా...

కృష్ణణ్ణి చూపిస్తూ..

ఉదయ్: balance వాణ్ణి వెయ్యండి..

అని హడావుడిగా పరిగెత్తాడు..
కృష్ణుడు రియాక్షన్...
ఉదయ్ హడావుడిగా వెతుకుతున్నాడు..
సంధ్య కనబడటంలేదు...

ఒక టేబుల్ దగ్గర..
వాణి tequila ఒక shot తాగి...
చిన్న గ్లాస్‌ని టేబుల్ మీద పెట్టింది..
టేబుల్ మీద పది ఖాళీ గ్లాసులున్నాయి..
వాణి నిమ్మకాయ chew చేస్తుంటే పక్కనే కూర్చున్న youngster చేతిలో గ్లాస్‌తో..తాగకుండా వాణిని చూస్తున్నాడు...

అతన్ని చూస్తూ...

వాణి two more shots please...

youngster రియాక్షన్...

Bar table టేబుల్ దగ్గర...

| | | |
|---|---|---|
| | ఉదయ్: | ఇలాంటి చోట చుడీదార్..చుడీదార్ వేసుకుని వచ్చింద్రా.. అయినా బాగుంది.. పార్టీలో కూర్చుని examకి prepare అవుతున్నట్టు ఏదో రాస్తూనేవుంది |
| | కృష్ణ: | జర్నలిస్టేమోరా... |
| ఉదయ్ కోపంగా చూశాడు.. | | sorry..sorry..ఇంతకీ చుడీదార్ బాగుందా... అమ్మాయి బాగుందా.. |
| | ఉదయ్: | ఆ రెండిటి combination బావుంది.. వెళ్ళి చూసేలోపు మాయమైపోయింది.. ఎక్కడుందో ఏంటో.. |
| | ఓ.బి: | ఓయ్... |

అని వినిపించి ఉదయ్ వెనక్కి తిరిగి చూశాడు
సంధ్య కనిపించి అలా చూస్తుండిపోయాడు..

| | | |
|---|---|---|
| | సంధ్య: | ఆ tissue పేపర్లందించు.. |
| ఉదయ్ చూస్తూవున్నాడు.. | | |
| pause యిచ్చి.. | సంధ్య: | tissues... |

ఉదయ్ తేరుకుని అక్కడున్న tissues యిచ్చాడు..
సంధ్య తీసుకుని move అయ్యింది..
ఉదయ్ అలా ఆమెనే చూస్తూ..
tranceలో వెళ్తుంటే, కృష్ణ ఆపాడు..

కృష్ణుడు: regular అమ్మాయిలా లేదురా..

Confidentగా అతని వైపు చూసి..

ఉదయ్: five minutes...

అని సంధ్య కూర్చున్న టేబుల్ దగ్గరికెళ్ళి
కూర్చున్నాడు..
సంధ్య ఏదో రాసుకుంటోంది..

ఉదయ్: hello...

అనగానే చూసింది...

ఉదయ్..

సంధ్య silentగా వుంది

నా పేరు ఉదయ్...

సంధ్య: సరే...

అని ఏదో రాసుకోబోతుంటే..

ఉదయ్: మీ పేరు?

విసుగ్గా..

సంధ్య: దేనికి?

ఉదయ్: ఆ...మా చెల్లికి పెళ్ళి..శుభలేఖ యివ్వాలి

సంధ్య: మీ చెల్లి పేరు?

ఉదయ్: ఆ..ఆ..మల్లిక..

సంధ్య: పెళ్ళికొడుకు పేరు?

ఉదయ్: గిరీష్ కర్నాడ్..

సంధ్య: ఎప్పుడు పెళ్ళి?

ఉదయ్: july...july eighteenth...

సంధ్య: ఆషాఢం..పైగా శూన్యమాసం..పెళ్ళిళ్ళు ఎవరూ చేసుకోరు..మీకు knowledge లేదు..

ఉదయ్: నాకసలు చెల్లే లేదు..
మీతో మాట్లాడ్డానికి అబద్ధం చెప్పాను

సంధ్య: సరే..మాట్లాడండి

ఏం మాట్లాడాలా అని
ఆలోచిస్తూ...చిన్న pause...

ఉదయ్: పార్టీ చాలా బావుంది కదా..rocking..

సంధ్య: నాకిలాంటివి యిష్టం వుండవు

ఉదయ్: మరి new year కి ఏం చేస్తారు?

సంధ్య: ప్రతి ఏడాది భీమ్లీ బీచ్‌లో correctగా ఈ timeకి జల్లులు కురుస్తాయి..
అందులో తడుస్తూ new yearకి
స్వాగతం చెప్పడం నాకిష్టం

ఉదయ్: amazing...తలచుకుంటేనే superగా వుంది
మరి ఈ year...?!

కట్ చేస్తూ..

సంధ్య: అసలు మీకేం కావాలి?

ఉదయ్: మీ పేరు

ఒక్క second ఆలోచించి...

సంధ్య: మీ పేరుకి opposite నా పేరు

ఉదయ్: ok..ఉదయ్ అంటే day...so..మీ పేరు రాత్రి..
చీకటి..చందమామ..నక్షత్రం..ఆ..వెన్నెల

నవ్వి..

సంధ్య: సంధ్య..

ఉదయ్: సంధ్య..ఓకే.. sandy అని పిలవొచ్చు..

సంధ్య సంధ్య..సంధ్య జాగర్లపూడి..

అని stress చేసింది

ఉదయ్: మీకో good news చెప్పాలి..

సంధ్య: ఈసారి మీ పెళ్ళా..

ఉదయ్: కాదు..నా birthday..ఈ రోజే..నిజం..

సంధ్య: ఏ yearలో పుట్టారు?

ఉదయ్: 1985..

సంధ్య tissue paper మీద
calculation చేస్తోంది..

మీకు తెలుసా..
1985లోనే Microsoft Windows first
versionని launch చేసింది..

సంధ్య టక్కున లేచి
ఏమీ మాట్లాడకుండా వెళ్లిపోతుంటే..
ఉదయ్ షాక్‌తో వుండిపోయాడు..
కొద్దిగా hurt అయ్యాడు..
అటు యిటు చూసి కోపంగా అమె వెనకే వెళ్ళాడు..
వేరే చోట వున్న సంధ్యని అటు యిటు వెళ్ళకుండా
corner చేస్తూ..

ఉదయ్: ఇప్పటిదాకా బానే మాట్లాడారు కదా..
suddenగా ఏమైంది?..

సంధ్య పట్టించుకోకుండా వెళ్తుంటే
అడ్డుపడుతూ..
చేయి నోటి దగ్గర పెట్టి 'హ..' అని
blow చేసి....

ఉదయ్: నేనేం తాగలేదు..
problem ఏంటో చెప్పండి..

ఇబ్బందిగా..hesitate అవుతూ..

సంధ్య: మీకు నాకు set కాదు..

ఉదయ్‌కి అర్థం కాలేదు..

ఉదయ్: what...!?

సంధ్య: మీరు seven..నేను five...
numerology ప్రకారం మనం ఫ్రెండ్స్ కాలేం..

ఉదయ్‌కి ఏం అర్థం కాక అటు యిటు
చూశాడు..

ఒకవేళ అయినా ఆ friendship ఎక్కువకాలం
వుండదు..

convince చేస్తూ...

ఉదయ్: పోనీ తక్కువకాలం friendsగా వుందాం..

సంధ్య: Relationships అనేవి long lastingగా వుండాలి..
అదే నాకు ఇష్టం..
happy birthday..
happy new year...
and..good bye

అని వెళ్లిపోయింది.
ఉదయ్‌కి ఆమె character నచ్చి..
చిన్న smileతో అలా చూస్తుండిపోయాడు..

-cut to-

| Sc.9 | Court | Ext/Day |
|---|---|---|

సంధ్య చేతిలో 'లాయర్‌ని అడగాల్సినవి'
అన్న list వుంది..
దాంట్లో instalments, stay order,
adjournment, notice, reminder..
అని వరసగా రాసున్నాయి...
సంధ్య వాటిని tick పెడుతుంటే లాయర్
voice post అవుతోంది..

| | | |
|---|---|---|
| పేపర్ చూస్తూ.. | లాయర్: | వైజాగ్ బీచ్ రోడ్‌లో రెండొందల యాభై గజాల స్థలం..వంద గజాల ఇల్లు..Rising Sun Finance వాళ్ళ instalment schemeలో కొన్నారు.. |
| సంధ్య, వాణి వైపు చూస్తూ.. | | ఇల్లెవరి పేరు మీదుంది? |
| | వాణి | బామ్మ పేరు మీదుంది సార్ |
| | లాయర్ | ఆ... |
| అని పేపర్స్ చూస్తూ.. | | బామ్మ పన్నెండు instalments కట్టింది.. ఇప్పటికి eight instalments lapse అయ్యాయి.. |
| | సంధ్య | అది కాదు సార్.. |

లాయర్ తలెత్తి చూశాడు..

| | | |
|---|---|---|
| | వాణి | నువ్వు ఆగవే బామ్మ.. |
| పేపర్స్ చూస్తూ.. | లాయర్ | ఇంకా balance ten years కట్టాలి..<br>వైజాగ్‌లో real estate boom వుంది కాబట్టి<br>ఇపుడా ఇల్లు బాగా రేటు పలుకుతుంది..<br>అందుకే ఆ ఇల్లు ఫైనాన్స్ కంపెనీ వాళ్ళు<br>స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు.. |
| | వాణి: | అంతే సర్.. |
| | లాయర్: | Case representation సంధ్య.. |
| ఇద్దరిని చూస్తూ.. | | ఈ సంధ్య ఎవరు? |
| విసుగ్గా.. | సంధ్య: | నేనేనండి.. |
| | లాయర్ | నువ్వు సంధ్యవా! |
| అని confuse అవుతూ చూశాడు.. | | |
| | సంధ్య | అవునండీ..balance amount కట్టేసి ఇక<br>నుంచి continuousగా instalments<br>కడతాను.. ఇల్లు వదులుకోను.. |
| | వాణి: | బామ్మా..నేను మాట్లాడుతున్నా కదా.. |
| అని లాయర్‌తో… | | ఏం లేదు సర్..తను ఆ ఇంటికి బాగా<br>attached..అందుకే.. |

| | | |
|---|---|---|
| | లాయర్: | అది సరే గానీ.. |
| సంధ్యని చూపిస్తూ confirm చేసుకుంటున్నట్టు.. | | తనే కదా బామ్మ..? |
| | వాణి: | కాదు కాదు..నేను తనని బామ్మ అని పిలుస్తాను.. |
| | లాయర్: | తను మీ బామ్మ.. |
| పేపర్స్ చూపిస్తూ.. | | మరి ఈ బామ్మ ఎవరు? |
| | సంధ్య: | అందుకే నన్ను అలా పిలవద్దు అనేది.. |
| | వాణి: | అది కాదు sir... |
| | లాయర్: | నాకర్థమైంది..తనని బామ్మ అని పిలిస్తే కోపం ఎందుకంటే వాళ్ళ బామ్మ చనిపోయింది కాబట్టి |
| ఇద్దరి రియాక్షన్స్.. మొహాలు చూసుకున్నారు.. | | |
| Letter మీద డేట్ చూసి.. | లాయర్ | ఈ లెటర్ రాగానే నన్ను కలిసుండాల్సింది కదా.. |
| | సంధ్య | వారం నుంచి ట్రై చేస్తున్నాను సర్... యిన్ని రోజులు యిల్లు వదిలి ఎప్పుడూ వుండలేదు నేను.. |

లాయర్ ఓకే..ఓకే..litigationలో వున్న propertyని
lock చేసి వుంచడం మంచిది కాదు..
నువ్వు వెంటనే అక్కడికి వెళ్ళిపో..
నేను stay orderకి apply చేస్తాను...
కాకపోతే ఆ కంపెనీ కొంచెం strong..
i will try my best..

ఇద్దరు thank you sir...

కట్ చేస్తే..

ఇద్దరు మెట్ల మీద నడుస్తున్నారు..
సంధ్య మీద ఏదో పడింది..
తల దులుపుకుంటూ...

భయంతో.. సంధ్య: అయ్యోయ్యో...

అని అటు యిటు చూస్తుంటే..

వాణి ఏమైందే...!

వాణితో.. సంధ్య బల్లనుకుంటూ..తల మీద పడితే మరణమే..

అని పైకి చూసింది..

-cut to-

Sc.10 Hero House Ext-Int/Day

ఆకాశంలో చాలా రకాల kites
ఎగురుతున్నాయి..
బిల్డింగ్‌ల మీద పిల్లలూ, పెద్దలు గాలిపటాలు
ఎగరేస్తున్నారు..
ఒక గాలిపటం కట్ అయింది..

జనం అఫ్ఫా..

అని హుషారుగా అరిచారు..

Camera tilt down చేస్తే..
ఒక సందులో చాలా కార్లు ఆగి వున్నాయి..
ఒక పెద్ద బిల్డింగ్ ఎదురుగా కొంతమంది
జనం wait చేస్తున్నారు..
C.M. convoy వచ్చి ఆగింది...
C.M. దిగి లోపలికెళ్తుండగా...

mikeలో.. TV రిపోర్టర్ సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త..శ్రీ బ్రహ్మాజీ రావు
ఈ రోజు ఉదయం అయిదు గంటలకి
స్వగృహంలో ఆకస్మిక గుండెపోటుతో
మరణించారు..అనేక మంది ప్రముఖులు
ఆయనకి తుది నివాళులు అర్పించడానికి
ఇక్కడికి చేరుకుంటున్నారు..

హాల్లో white & whiteలో చాలా మంది
వున్నారు..
ఉదయ్ ఫాదర్ డెడ్‌బాడీ వుంది..

Dark glasses పెట్టుకుని calmగా
నిలబడ్డాడు ఉదయ్..
అందరు వచ్చి ఉదయ్‌ని pat చేసి
వెళ్తున్నారు..

ఉదయ్ దగ్గరికొచ్చి...

C.M: He was a great man..it's a great loss..

water serve చేస్తూ servant కిచెన్‌లోకి
వెళ్ళాడు

lady cookతో..

servant: చినబాబు కంట్లో ఒక్క చుక్క నీరు లేదు..

cook: ఆ తండ్రీ కొడుకుల మధ్య అలాంటి బంధం వుంటే కదా..

ఉదయ్ భుజం మీద ఓ పెద్దాయన చెయ్యి
పడింది

పెద్దా: ఉదయ్..God always wins..
when are you taking charge?

ఉదయ్ రియాక్షన్..

అదే..MDగా..

ఉదయ్: ఓ..

| | | |
|---|---|---|
| | పెద్దా: | నిన్న morning కూడా మీ father నీ గురించే మాట్లాడారు.. |
| | ఉదయ్: | నా గురించా..మా నాన్నా.. |
| | పెద్దా: | యా..generalగా అశుభం జరిగిన ఇంట్లో one year లోపు ఒక పెళ్ళి జరిగితే మంచిదంటారు.. |
| | ఉదయ్: | మీకు అమ్మాయుందా? |
| రియాక్టయ్యి.. | పెద్దా: | లేదు..ఏ..? |
| | ఉదయ్: | మీ అమ్మాయిని నాకు కట్టబెట్టే planలో వున్నారేమో అని doubt వచ్చింది |
| చిన్న నవ్వు నవ్వి.. | పెద్దా: | ఆలోచించు.. |
| | ఉదయ్: | నేను 30 years వచ్చేవరకు పెళ్ళి చేసుకోను..and నాకు పెళ్ళయ్యే వరకు business మీద interest రాదు.. so, just chill.. |

అని లోపలికి వెళ్ళిపోయాడు..
పెద్దాయన నిట్టూర్చాడు..

ఉదయ్ బాల్కొనీలోకి వెళ్ళి సిగరెట్ అంటించి
తాగుతున్నాడు..
బలంగా ఒక దమ్ము లాగి పొగ వదిలాడు..

ఓ.బి: ఓయ్..

అని సంధ్య voice వినిపించి రియాక్టయ్యాడు..
సిగరెట్ పడేసి అమె కోసం వెతికాడు...
సంధ్య కనిపించలేదు..
అటు యిటు చూశాడు.. లేదు..
తన imagination అని realise అయ్యాడు

అక్కడేవున్న కృష్ణుడితో..

ఉదయ్: new year partyలో చుడీదార్ వేసుకుందే..
ఆ అమ్మాయి address కావాలా..

కృష్ణుడు రియాక్షన్..

అతన్ని చూస్తూ.. ఉదయ్: I think I'm in love..

-Dissolve to-

Sc. 11 Heroine House, Vizag Ext/Day

Beachకి దగ్గరగా..
ఒక Duplex house..
ఇంటి ముందు నర్సరీ..
రకరకాల పూలమొక్కలు..
rose plants వున్నాయి..
యింటి ముందు నుంచి మెల్లగా
ఓ benz కారు pass అయింది..
అందులో ఉదయ్, కృష్ణుడు వున్నారు..
ఉదయ్ ఆమె యింటి వైపు చూస్తున్నాడు..

ఉదయ్: ముందు చుట్టుపక్కల ఆ అమ్మాయి గురించి
enquiry చేద్దాం..
details ఉపయోగపడతాయి

కారు ఇల్లు దాటి ముందుకెళ్ళింది..

-cut to-

Sc. 11A Middle Class House- 1, Vizag Ext/Day

కారు ఒక middle class house ముందు
ఆగింది..

ఉదయ్, కృష్ణ దిగి ఇంటివైపు నడిచారు..
యింటి ముందు ఒక మధ్య వయసావిడ
తన పదేళ్ళ కూతురికి జడేస్తోంది..

ఉదయ్, కృష్ణుడు ఆమెని approach
అయ్యారు

ladyతో... ఉదయ్: Good morning..

lady: ఏమమ్ముతున్నారేంటి..చేతుల్లో ఏవీ లేవు..

ఉదయ్: కాదండీ.. ఇక్కడ house number 176?

lady: పేరు?

ఉదయ్: సంధ్య

lady: బాబోయ్..ఆ మొక్కలమ్మాయా..
వాళ్ళింటికి గొడవకెళ్తున్నారా?

ఉదయ్: లేదు..తను నా ఫ్రెండ్

.

లోపలినుంచి..

o.b.(male): ఎవరే?

పెద్దగా అరుస్తూ..

పిల్ల: ఆ మొక్కల సంధ్య ఫ్రెండ్సంట

o.b.(male): మీరెందుకు వాళ్ళతో మాట్లాడుతున్నారు?

ఉదయ్, కృష్ణ రియాక్షన్స్..

-cut to-

Sc. 11B    Oldman's House, Vizag    Ext/Day

Jump cutలో..

complaint చేస్తూ..

ముసలాయన    అటువంటి అమ్మాయిని ఎక్కడా
చూడలేదండి బాబు.. వాస్తు, జ్యోతిష్యమంటే
తెగ పిచ్చిగా ఫాలో అవుతుంది

ఉదయ్    numerology కూడా

-cut to-

Sc. 11C　　　　Rich House, Vizag　　　　Ext/Day

Jump cutలో..

complaint చేస్తూ..

rich lady:　డబ్బున్నవాళ్ళని పురుగులకంటే హీనంగా చూస్తుంది

ఉదయ్, కృష్ణుడు రియాక్షన్స్

-cut to-

Sc. 11D		Middle Class House-2, Vizag		Ext/Day

Door open అయింది...
ఒక middle aged person వున్నాడు..

ఉదయ్: నమస్తే uncle..ఇక్కడ సంధ్య అని
మొక్కలమ్మాయి వుందికదా..నేను తన friendని

person: అలాగా..రేపు మా అబ్బాయి ఒడుగు..
ఇంట్లోనే చేస్తున్నాము

ఉదయ్: తనని తీసుకొస్తాను

person: వద్దు బాబు..తనెప్పుడూ ఏ పండగా, ఏ ఫంక్షన్
చేసుకోదు..మేం చేసుకున్నా రాదు..
పోయినసారి మా అమ్మాయి పెద్ద మనిషి
ఫంక్షన్ అప్పుడు..స్టీరియోలో సౌండ్ తగ్గిస్తే
మీ యింట్లో ఫంక్షన్‌లాగా వుంటుంది..
లేకపోతే మా యింట్లో ఫంక్షన్‌కి
మీరు స్టీరియో పెట్టినట్టుంటుంది అని ఎటకారం
చేసింది

ఉదయ్ రియాక్షన్..

బాబ్బాబు..ఈసారి మంగళవాయిద్యాలు
పెట్టుకుంటాం..కాస్త న్యూసెన్స్ కేస్ పెట్టకుండా
చూస్కో.

ఉదయ్ షాకయ్యాడు

బయటికొస్తూ..

కృష్ణుడు ఏంటి బాబాయి యిది

ఉదయ్: వీళ్ళకి అమ్మాయంటే jealousyరా

-cut to-

Sc. 11E Colony Street, Vizag Ext/Day

ఉదయ్, కృష్ణుడు వస్తుంటే..
వీధిలో నలుగురు కుర్రాళ్ళు చుట్టుముట్టారు..

| | | |
|---|---|---|
| | ఒకడు: | సంధ్య గురించి enquiry చేస్తోంది మీరేనా? |
| | కృష్ణ: | కాదు |
| | ఉదయ్: | అవును..ఏ..? |
| | ఒకడు: | లవ్వా..? |
| | ఉదయ్: | చేయకూడదా? |
| ఉదయ్ కాళ్ళ మీద పడి | ఒకడు: | చెయ్యండి సార్..పెళ్ళి కూడా చేసుకోండి..<br>ఈ కాలనీ నుంచి తీసుకెళ్ళిపోండి |
| దగ్గరికొచ్చి వాళ్ళతో | కృష్ణ: | బాబు..నిజం చెప్పండి..ఇది మా వాడి లైఫ్...<br>ఆ అమ్మాయికి పిచ్చా? |
| | రెండో | అదేం కాదు..<br>అంత perfect అమ్మాయిలు కథల్లో<br>నవలల్లో వుండాలి కానీ కాలనీల్లో వుంటే<br>కష్టం |

ఉదయ్ కృష్ణని చూసి కళ్ళు ఎగరేశాడు..

-cut to-

Sc. 12 Heroine House Ext/Day

నర్సరీ చాలా neatగా వుంది..
ముగ్గులు వేసివున్నాయి..
ఇంటి ముందు బోర్డు మీద...
**'నూటా డెబ్బయి ఆరు, బీచ్ హౌస్'**
అని రాసుంది..

బోర్డు చూసి..అర్థమైనట్టు చిటికేసి..

ఉదయ్: సంధ్య జాగర్లపూడి కదా..

కృష్ణ: నీ బొంద...
ఇది ఇంటి అడ్రస్...

ఉదయ్: నువ్వు చదువు...

కృష్ణ: సూటా దమ్మయి ఆసు...touch పోయింది
బాబాయి..meaning ఏంటంటే..
one seventy six, beach house..

సంధ్య బయటికొచ్చింది..
ఉదయ్, కృష్ణుడు దాక్కున్నారు..
ఉదయ్ మొక్కల మధ్య నుంచి ఆమెని చూస్తున్నాడు
సంధ్య గుడ్డు పగలగొట్టి గులాబీ మొక్క
కుండీలో వేస్తూ మొక్కతో మాట్లాడుతోంది..

సంధ్య: Lovers day అంట..lovers day..
ఫిబ్రవరీ 14 వస్తే చాలు అందరికీ మీరే
గుర్తొస్తారు..
పొద్దున్నుంచి తెగ ఫోన్లు..
జాగర్తగా వుండండి..
నేను లేనప్పుడు ఎవరన్నా తెంపేస్తారు..

ఉదయ్ slip అయ్యాడు..
సంధ్య రియాక్షన్...

| | | |
|---|---|---|
| | సంధ్య: | ఎవరు..? |
| లేచి సంధ్యతో.. | ఉదయ్: | అరే..మీరా..మీరేంటిక్కడ! |
| | సంధ్య: | అది నేనడగాలి...మీరేంటిక్కడ.. అడక్కుండా లోపలికొచ్చారు..ఆ.. |
| | ఉదయ్: | ఏం లేదండి..actually... |
| పక్కనున్న లేబర్‌తో | సంధ్య: | police station number ఎంత? |
| | ఉదయ్: | నా దగ్గరుంది! |
| | సంధ్య: | ఏంటి ఆటలా.. నా గురించి తెలీదు మీకు |
| మొక్కలమధ్య నుంచి ముందుకొస్తూ.. | ఉదయ్: | అది కాదండి.. |
| | సంధ్య: | మొక్కలు జాగర్త.. |

కృష్ణ దబ్‌మని పడ్డాడు..
ఒక కుండీ విరిగింది..
సంధ్య రియాక్షన్

| | | |
|---|---|---|
| లేస్తూ.. | కృష్ణ: | సారీ అండి..సారీ..నేను డబ్బులిచ్చేస్తాను.. |
| | సంధ్య: | మొక్క చచ్చిపోతే బతికిస్తావా..డబ్బుట డబ్బు.. |

| | | |
|---|---|---|
| manage చేస్తూ.. | ఉదయ్: | సంధ్యగారు..అది..<br>నాకు job..<br>అదే.. vizagలో నాకు job దొరికింది.. |
| | సంధ్య: | మీకు job దొరికితే నాకేంటి..<br>ఇక్కడికెందుకొచ్చారు? |
| | ఉదయ్: | actually... జ్యోతిష్యుడు..<br>job నిలబడాలంటే అదేదో చెట్టు యింట్లో<br>పెట్టమన్నాడండి.. అదేం చెట్టురా.. |
| కృష్ణుడు తలగోక్కుంటున్నాడు.. | | |
| | సంధ్య: | జమ్మి చెట్టా..? |
| | ఉదయ్: | ఆ.. right..<br>నా జాతకంలో వాస్తు బాలేదని చెప్పారు.. |
| సంధ్య రియాక్షన్... | | |
| | | అవునండి..వాస్తు problemతో గుళ్ళో పూజారిని<br>meet అయితే చేతిలో lines dead<br>అయ్యాయని wait చెయ్యమన్నారు..<br>mean while.. ఈ జిమ్మి..అదే..జమ్మి చెట్టు<br>చెప్పారు..నేనిచ్చిన technical information<br>wrong అయ్యుండొచ్చు..కానీ practical<br>problem అర్థం చేసుకోండి..<br>చెట్టు..job..linked...అందుకే..please..<br>నాకు జమ్మి చెట్టు మీరే set చెయ్యాలి... |
| కొంచెం cool అయ్యి.. | సంధ్య: | readyగా లేవు..మీ number యిచ్చి వెళ్ళండి.. |

| | | |
|---|---|---|
| | ఉదయ్: | all nines అండి.. |
| | | double nine..nine..double nine.. |
| | | double nine..nine..double nine... |
| సంధ్య అనుమానంగా చూసింది.. | | |
| cover చేస్తూ.. | ఉదయ్: | నేను by birth పూరే...మా డాడీ చాలా ఏళ్ళు |
| | | hard work చేస్తే ఇప్పుడు |
| | | middle class అయ్యాం.. |
| | | idea cellular company వీళ్ళదే |
| | | అందుకే నాకీ number యిచ్చారు.. |
| | కృష్ణ: | yeah... |
| | సంధ్య: | cell phone temporary.. |
| | | landline అయితే permanentగా వుంటుంది |
| ఉదయ్ రియాక్షన్... | | |
| | | చెట్టు దొరికిన తర్వాత నేనే పిలుస్తాను.. |
| అని కృష్ణుడిని చూపిస్తూ... | | మీరు మాత్రం రావొద్దు.. |
| కృష్ణ రియాక్షన్... | | |
| లోపలికెళ్తూ.. | | వెళ్తూ వెళ్తూ గేటేసి వెళ్లండి.. |
| ఉదయ్, కృష్ణుడు రియాక్షన్స్.. | | |

-Dissolve to-

Sc.13 Bus Stand Ext/Day

ఉదయ్, కృష్ణుడు wait చేస్తున్నారు..

ఒక ladies bus వాళ్ళ ముందు
నుంచి పాసైంది..

కృష్ణుడు చూసి..

కృష్ణుడు: అదిగో..అందులో వెళ్తోంది

ఉదయ్ చూసి బస్ వెనక పరిగెత్తాడు..
పరిగెత్తి వెళ్ళి బస్సెక్కాడు..
లేడీ కండక్టర్ అడ్డొచ్చింది..

లేడీ కం: హలో..యిది ladies bus

ఉదయ్: తెలుసు..ఆ అమ్మాయితో మాట్లాడి దిగేస్తా

లేడీ కం: ఏయ్ mister..దిగుతావా లేదా..

ఉదయ్: please..అర్థం చేసుకోండి..it's urgent..

ఒకమ్మాయి పోకిరి వెధవ..యిలా చెప్తే వినడు..రండి

అంటూ అమ్మాయిల్ని పిలిచింది..

అమ్మాయిలు వచ్చి ఉదయ్‌ని
కుమ్మేస్తున్నారు..

ఉదయ్ సంధ్యగారూ..సంధ్యగారూ...

అని అరుస్తున్నాడు..

సంధ్య తిరిగి..
ఉదయ్‌ని చూసి రియాక్టయింది..

సంధ్యని చూసి.. ఉదయ్: జమ్మి చెట్టండి...దొరికిందా..?

సంధ్య కోపంగా చూసింది..

life and death problem అండి..

సంధ్య చిరాగ్గా తల తిప్పేసుకుంది..
అమ్మాయిలు ఉదయ్‌ని బస్‌లోంచి దించేశారు
బస్ వెళ్ళిపోయింది..
ఉదయ్ చూస్తూండిపోయాడు.

-Dissolve to-

Sc.14 Women's College Ext/Day

కాలేజ్ బెల్ మోగింది..
అమ్మాయిలు compoundలోకి వచ్చారు..
ఒక అమ్మాయి సంధ్యని పిలిచి చూపించింది...
సంధ్య చూస్తే...
ఉదయ్ compound wall మీద
'Attn...Sandhya'
అని రాసున్న చిన్న board పట్టుకుని వున్నాడు..
అది తిప్పగానే యింకోవైపు
'Jammi...Please' అని రాసుంది..
సంధ్యకి కోపం వచ్చింది..
సంధ్య పక్కనున్న అమ్మాయిలు వింతగా
చూస్తున్నారు...
సంధ్య కిందినుంచి రాయి తీసి విసిరింది...
ఉదయ్ తప్పించుకోబోయి balance తప్పి
కిందపడ్డాడు..

-Dissolve to-

Sc.15 Colony Street, Vizag Ext/Day

సందు చివర ladies bus వచ్చి ఆగింది..
అందులోంచి సంధ్య దిగింది..
బస్ వెళ్ళిపోయింది..
సంధ్య యింటి వైపు నడుస్తోంది..

voice: good evening..

అని వినిపించి చూస్తే..ఉదయ్..
సంధ్య బదులు చెప్పకుండా నడుస్తోంది..
ఆమెకి చాలా కోపంగా వుంది..

ఆమె పక్కనే నడుస్తూ..

ఉదయ్: ఏంటండి..మీతో మాట్లాడాలంటే అస్సలు కుదరట్లేదు..ఇల్లు..bus..college.. మూడూ restricted areas..

సంధ్య మౌనంగా నడుస్తూ తనుండే
సందులోకి తిరిగింది..

ఉదయ్: busలో ఆ రోజు లేడీసందరూ రక్కేశారండి.. ఈ దెబ్బ చూశారా..compound wall మీద నుంచి పడినప్పుడు తగిలింది..

-cut to-

Sc.15A Heroine House Ext-Int/Day

సంధ్య తన యిల్లు చేరుకుని..
గేటు తీసుకుని లోపలికి వెళ్ళింది..
ఉదయ్ కూడా లోపలికి వచ్చేలోపలే గేట్ వేస్తూ..

సంధ్య: చూడండి..అపరిచితులతో మాట్లాడడం నాకిష్టం వుండదు..మీరిలా వెంటపడకపోతే మీకూ మర్యాద..నాకూ మర్యాద..

ఉదయ్: కాదండి..శని పీడించేస్తున్నాడని astrologer చెప్పాడు.. ఎలాగైనా జమ్మి చెట్టు..

కట్ చేస్తూ..

సంధ్య: శని నిన్ను పీడించడం కాదు..
నువ్వు నన్ను శనిలా పీడిస్తున్నావు..
ఎక్కడపడితే అక్కడ అడగడం ఏంటి..

అంటూ లోపలికి నడిచింది...

గేటు దగ్గరనుంచి..

ఉదయ్: అదికాదండి..నా problem మీకర్థం కావట్లేదు.

సంధ్య లోపల బ్యాగ్ పడేసి
cordless phoneతో బయటికొచ్చింది

సంధ్య: నేను నీకు జమ్మిచెట్టు తెచ్చివ్వట్లేదు..
దయచేసి నీ మొహం నాకెప్పుడూ చూపించకు

ఉదయ్: సంధ్యగారూ..

.

సంధ్య: Last warning యిస్తున్నా..
ఇక్కడినుంచి వెళ్లిపో..

అని harshగా చెప్పింది..
ఉదయ్ డల్ అయ్యాడు..
అక్కడినుంచి అవుటయ్యాడు..
అదే frameలోకి ఒక జీప్ వచ్చి ఆగింది..

జీపులోంచి అయిదుగురు రౌడీలు దిగారు..
వాళ్ళలో main వాడు పాన్ నములుతూ
ఉమ్ముకుంటూ లోపలికి వస్తున్నాడు..
చాలా carelessగా లోపలికొస్తున్న వాళ్ళని
చూసి సంధ్య కంగారుపడింది

main : ఇల్లు ఖాళీ చేయమని నోటీసిచ్చాక యింకా
ఇక్కడేం చేస్తున్నావే..

భయం భయంగా.. సంధ్య: ఎవరు మీరు..మర్యాదగా మాట్లాడండి

వెటకారంగా.. main: ఏంటే మర్యాద..

సంధ్య: ఏయ్..పోలీసులకి ఫోన్ చేస్తా

అని cordless phone చూపించింది

main వాడు ముందుకొచ్చి..

main: ఎంత ధైర్యముంటే కోర్టుకెళ్ళి స్టే ఆర్డర్ తెచ్చుకుంటావ్..మామూలుగా చెప్తే అర్ధంకాదా నీకు

సంధ్య: ఏయ్ ఏంటిది...మూర్తిగారు..మూర్తిగారు...

main: పిలవ్వే..పిలువ్..ఎవరొస్తారో చూద్దాం.. రమ్మను..

అని మీదికొస్తుంటే..
సంధ్య కంగారుపడుతోంది..
భయంతో అడుగులు వెనక్కి వేస్తోంది..

సంధ్య: కేసు కోర్టులోవుంది..

main: కాస్సేపట్లో నువ్వు వీధిలో వుంటావ్..

సంధ్య: మర్యాదగా బయటికెళ్ళండి

సంధ్య టెన్షన్ పెరుగుతోంది..

main: అదే మాట నేనూ చెప్తున్నా..

సంధ్యకి భయం పెరిగిపోయింది..
tension peakకి చేరింది..
వెనక పట్టుకుని వున్న cordless phoneలో
9 నంబర్‌ని వరసపెట్టి నొక్కింది..

main: ఏంటీ..యింకా ఏం ఆలోచిస్తున్నావ్...

ఓ.బి.: హలో బాస్...

అంటూ voice వినిపించింది..
అందరూ తిరిగి చూశారు..
ఉదయ్ కనిపించాడు..

ఉదయ్ : ఏంటి బాస్ యిది..

main: loan recovery..

ఉదయ్: దానికిది కాదు కదా పద్ధతి..

main: అది చెప్పడానికి నువ్వెవడివిరా..

అంటూ ఉదయ్ దగ్గరికొచ్చాడు..

ఉదయ్: నేనెవరైతే ఏంటి బాస్..
loan problem వుంటే కోర్టుకెళ్ళండి..
పోలీసులతో రండి..
ఆడపిల్లతో ఈ దాదాగిరి పద్ధతికాదు బాస్

main: దాదాగిరీయే..అయితే ఏం చేస్తావురా యిప్పుడు

రౌడీలు ఉదయ్‌ని చుట్టుముట్టారు..
ఫైట్ బిల్డప్..
ఉదయ్ రియాక్షన్ మారింది..
సంధ్యకి టెన్షన్ పెరిగింది..
ఉదయ్ సంధ్య వైపు చూశాడు..

main: ఏంటి..కొట్టడానికి పర్మిషనా..

ఉదయ్ వాళ్ళ వైపు చూసి..

సంధ్యతో.. ఉదయ్: నువ్వు లోపలికి వెళ్ళి అందరికీ టీ పెట్టు..

సంధ్య రియాక్షన్..

main: అంటే టీ వచ్చేలోపు మనం అవుట్..

అని నవ్వుకున్నారు వాళ్ళు

సంధ్య అలాగే వుంది

ఉదయ్: వెళ్ళు..

అని అరిచాడు..

సంధ్య తేరుకుని లోపలికెళ్ళింది..
అమెని follow అయ్యాం..
లోపల..
సంధ్య స్టౌ వెలిగించింది..
గిన్నె పెట్టింది.. నీళ్ళు పోసింది..
టీ పొడి వేసింది.. పాలు పోసింది..
చక్కెర వేసింది..
సంధ్యకి చెమటలు పడుతున్నాయి..
మంట పెంచింది..
స్టవ్ మీద టీ పొంగింది..
మంట off చేసింది..
టీ కప్పుల్లో పోసింది..
ట్రేలో టీ కప్పులతో సంధ్య బయటికొచ్చింది..
ఆమె చేతులు వణుకుతున్నాయి..
నెమ్మదిగా అడుగులు వేస్తూ వచ్చింది..
వచ్చి చూస్తే..
రౌడీలు ఉదయ్‌తో నవ్వుతూ మాట్లాడుతున్నారు..

| | | |
|---|---|---|
| చాలా casualగా... | రౌడీలు | లేదు బాస్..అవునా బాస్.. |
| అంటూ మాట్లాడుతున్నారు.. | | |
| ఉదయ్‌కి shake hand యిచ్చి | main: | వస్తాం బాస్... |
| | ఉదయ్ | టీ వచ్చింది..తాగెళ్ళండి.. |
| | main: | వద్దు బాస్..మేం బయటికెళ్ళి తాగుతాం.. |
| అని సంధ్యతో | | వుంటా మేడమ్.. |
| అని వెళ్ళిపోయారు..<br>సంధ్యకి ఏం అర్థం కాలేదు.. | | |
| | ఉదయ్ | వాళ్ళతో మాట్లాడేశాను..<br>యింక మీ జోలికి రారు...<br>ఏదన్నా problem వస్తే..<br>నా number వుందిగా..call చెయ్యండి |
| అని move అయ్యాడు | | |
| | సంధ్య: | ఓయ్... |
| అని పిలవగానే ఉదయ్ ఆగి చూశాడు | | |
| | | thanks... |
| అనగానే ఉదయ్ happyగా ఫీలయ్యాడు. | | |

-cut to-

Sc.16 Roads, Car (Vizag) Ext/Day

కృష్ణుడు కార్ drive చేస్తున్నాడు..
ఉదయ్ పక్కన కూర్చున్నాడు..
తల విదిలిస్తూ రియాక్టయ్యి..

ఉదయ్: Just miss రా...
వాళ్ళు మన company పంపించిన రౌడీలు
కాబట్టి బతికిపోయాను..
లేకపోతే కుమ్మేసేవాళ్ళు

కృష్ణ: ఏంట్రా నువ్వు చెప్తున్నది!

ఉదయ్: సంధ్య home loan తీసుకుంది మన
companyలోనే..ఏదో case నడుస్తోంది

కృష్ణ: అవునా...అయితే యింకే..
ఈ సంగతి తెలిస్తే తనే నీ చుట్టు తిరుగుతుంది

ఉదయ్: ఆ రోజు కాలనీలో aunty చెప్పింది
గుర్తులేదా.. at any cost సంధ్యకి
తెలియకూడదు

కృష్ణ: ఇప్పుడేం చేద్దాం?

ఉదయ్: Vizagలో మన office ఎక్కడుందో కనుక్కో?

-cut to-

Sc.17 Rising Sun Finance Ext-Int/Day

Exteriorలో కారొచ్చి ఆగింది..
ఉదయ్, కృష్ణుడు దిగారు..
ఉదయ్ హడావుడిగా లోపలికి నడుస్తున్నాడు..
కృష్ణుడు అతన్ని ఫాలో అవుతున్నాడు..
ఇద్దరు reception దాటి lift వైపు వెళ్తుంటే..
ఏదో పన్లో వున్న receptionist నాన్సీ
వీళ్ళని ఆపుతూ..

| | | |
|---|---|---|
| | నాన్సీ: | Hello..Hello..ఎవర్ని కలవాలి? |

ఉదయ్ ఆగి, అటు యిటు చూసి..
ఏం అడగాలో తెలియక..

| | | |
|---|---|---|
| కృష్ణుడుతో | ఉదయ్: | ఇక్కడెవర్రా head.. |
| | కృష్ణుడు | G.M... |
| అని నాన్సీతో.. | | G.M.ని కలవాలి.. |
| | నాన్సీ: | Do you have an appointment? |
| నాన్సీ దగ్గరికొచ్చి కోపంగా.. | ఉదయ్: | I own this company |
| | నాన్సీ: | sorry sir..appointment లేకపోతే ఎవరైనా wait చేయాల్సిందే... |

| | | |
|---|---|---|
| | ఉదయ్: | I don't wait for anybody |
| కోపంగా కృష్ణుడుతో... | | ఏంట్రా యిది.. |
| కృష్ణుడు గబగబ ఫోన్ చేస్తున్నాడు.. | | |
| | నాన్సీ: | Security..ఎవర్ని పడితే వాళ్ళని లోపలికి పంపించొద్దని ఎన్నిసార్లు చెప్పాలి నీకు... |
| అని అరుస్తుంటే.. | | |
| GM కంగారుగా పరిగెత్తుకుంటూ వచ్చాడు | | |
| ఉదయ్‌తో... | GM: | Sorry sir...I am very sorry... |
| అని నాన్సీతో.. | | Don't  you recognise the proprietor... |
| నాన్సీ భయంతో shake అయిపోయింది | | |
| GMని చూస్తూ.. | ఉదయ్: | మీరేనా G.M...? |
| | GM: | Very sorry sir...I will take steps |
| ఉదయ్ కోపంగా చూశాడు.. | | |

lift door open అయింది..
ఉదయ్ liftలోకి enter అయ్యాడు...
కట్ చేస్తే..

ఉదయ్ ఆఫీసులోకి ఎంటరయ్యాడు..
అతని వెనక కృష్ణుడు, GM follow
అయ్యారు..
ఉదయ్ stylishగా నడుస్తున్నాడు...
అతన్ని చూసి ఆఫీసులో అందరు alert
అయ్యారు..

నడుస్తూ GMతో..

ఉదయ్: Home Loan section ఎక్కడ?

GM: ఇక్కడే సార్..leftలో..

ఉదయ్ అక్కడికెళ్ళగానే..
అక్కడున్న ఆఫీసర్ ఉదయ్‌ని చూసి
లేచి నిలబడి wish చేశాడు..

కుర్చీలో కూర్చుంటూ..

ఉదయ్: House number 176, Vaninagar, Beach Road, Vizag...ఈ యింటి file తీయండి

ఆఫీసర్ గబగబ ఫైల్ వెతికి యిచ్చాడు..
ఫైల్ చూసి..

ఉదయ్: దీన్ని urgentగా settle చేసెయ్యండి

ఆఫీసర్ ఓకే సర్..but...

అని hesitate అవుతుంటే...

ఉదయ్: ఏంటి?

| | | |
|---|---|---|
| | ఆఫీసర్ | Property మీద legal proceedings start అయిపోయాయి సర్..దాన్ని ఆపాలంటే MD సైన్ చేయాలి.. |
| GMని చూసి.. | ఉదయ్: | అయితే MDని పిలవండి |
| అతను కూడా hesitate అవుతూ.. | GM: | నాన్నగారు పోయాక MD position ఖాళీగా వుంది సార్.. |

ఉదయ్ రియాక్షన్...

Frustrationతో లేచి నడిచాడు ఉదయ్..
అతని వెనక అందరు follow అయ్యారు..

| | | |
|---|---|---|
| GM తో.. | ఉదయ్: | నేను MDగా position తీసుకోవడానికి papers ready చేయండి.. |
| అని కృష్ణుడుతో.. | | రేయ్..యింట్లోంచి నా suit తెప్పించు.. |

అంటూ నడుచుకుంటూ వెళ్ళి
board room తలుపు ఓపెన్ చేయగానే..
match cutలో ఉదయ్ suitలో నడుస్తున్నాడు..

చిన్న Conference Roomలో...
Board Members కూర్చునివున్నారు...
ఉదయ్ వచ్చి కుర్చీలో కూర్చుని..

ఉదయ్: I hereby take charge as the M.D., Brahmaji Group of Industries

అక్కడినుంచి stylishగా Home Loan sectionకి వచ్చి..

Loan Officerతో..

ఉదయ్: నేనిప్పుడీ company MDని.. ఎక్కడ sign చేయాలి?

ఆఫీసర్ పేపర్స్ చూపించాడు..
ఉదయ్ Managing Director అని వున్న చోట sign చేశాడు..

GM తో..

ఉదయ్: ఇకనుంచి loan recoveryకి రౌడీల్ని వాడడం మానేయండి..

GM: ok sir...I will take steps..

Cut...

ఉదయ్ Reception దగ్గరికొచ్చాడు..
నాన్సీకి అతన్ని చూడగానే
చెమటలు పట్టాయి...

| | | |
|---|---|---|
| ఆమె దగ్గరికొచ్చి.. | ఉదయ్: | పేరేంటి? |
| | నాన్సీ: | నాన్సీ...సార్... |
| | ఉదయ్: | నువ్వు చేసిన mistake యింకెవరన్నా చేస్తే చంపేస్తా.. |

నాన్సీ రియాక్షన్...భయం...

| | | |
|---|---|---|
| పక్కనే వున్న.. | GM: | Sure sir...I will take steps.. |
| కోపంగా చూసి.. | ఉదయ్: | మీరసలు lift వాడరా... |

GM silent అయ్యాడు..
కృష్ణుడు చిన్నగా నవ్వుకున్నాడు..
ఉదయ్ బయటికి నడిచాడు...

-cut to-

Sc.18 Terrace, Heroine House Ext/Eve

సంధ్య terrace మీద ఫోన్ పట్టుకుని
wait చేస్తోంది...

కొంతసేపటికి ఫోన్ రింగైంది...

ఆన్సర్ చేస్తూ... సంధ్య: ఏంటే ఇంత సేపు?

వాణి: నీకేంటే బామ్మ.. missed call ఇస్తావు..
చూసుకుని చేయాలి కదా...

సంధ్య అది సరేగానీ, అసలు విషయం చెప్పనీ..
యిప్పుడే ఏం జరిగిందో తెల్సా..
మొన్నొచ్చిన రౌడీలు..వాళ్ళ ఆఫీసరు..
ఆ ఆఫీసరు పైనాఫీసరు.. అందరూ కట్టకట్టుకుని
వచ్చి చేతులు జోడించి క్షమాపణలు చెప్పారు..

వాణి: అవునా..!

సంధ్య: నా యిష్టమొచ్చినప్పుడు..ఎప్పుడు వీలైతే
అప్పుడు instalments కట్టొచ్చుట..

వాణి: మరి డబ్బులున్నాయా..
నన్నేమన్నా పంపించమంటావా?

సంధ్య: ఆ..వద్దులే..

వాణి: కొంపతీసి..నీ పెళ్ళికి save చేసిన డబ్బుల్లోంచి తీస్తున్నావా ఏంటి!

సంధ్య: లేదు..నా దగ్గర ఓ ప్లానుంది

-cut to-

Sc.19 Heroine House Ext/Eve

'Paying Guest Accommodation Available
- Only for Girls'

అని యింటి ముందు poster అంటించి వుంది..
చేతిలో poster పట్టుకుని ఆవేశంగా వచ్చి యింటి
ముందు poster చూసి..

| | | |
|---|---|---|
| గట్టిగా.. | ఉదయ్: | సంధ్యగారు..సంధ్యగారు.. |

అంటూ లోపలికొచ్చాడు

| | | |
|---|---|---|
| వెనక నుంచి | సంధ్య: | ఏంటి? |

ఉదయ్ టక్కున వెనక్కి తిరిగాడు..
మొక్కల మధ్య చిన్న stool మీద చిన్న
scribbling padలో penతో ఏదో list
రాస్తూ కూర్చుని వుంది సంధ్య

| | | |
|---|---|---|
| మేనేజ్ చేస్తూ.. | ఉదయ్: | మీరేమన్నా నాకు ఫోన్ చేశారా? |
| | సంధ్య: | actually చేద్దామనుకున్నా |
| | ఉదయ్: | దేనికి? |
| | సంధ్య: | జమ్మి చెట్టు దొరికింది |

అని చిన్న మొక్క యిచ్చింది

మొక్క తీసుకుని..

ఉదయ్: ఓ..thanks..
చెట్టు నాటడానికి ఒక అద్దె యిల్లు
కోసం వెతుకుతుంటే ఈ poster కనిపించింది

సంధ్య: దాని మీద only for girls అని రాసుంది..
చదవలేదా

ఉదయ్: చదివాను..కానీ..girlsకిస్తే మీరు TV 9,
newspapers చుట్టూ తిరగాలి..
police stationకి కూడా

సంధ్య: ఏ..?

ఉదయ్: ఈ రోజుల్లో అమ్మాయిలు ఎలా వున్నారు

సంధ్య: వైజాగ్ అమ్మాయిలు decent..

ఉదయ్: డీసెంటే కాదు..
వైజాగ్ అమ్మాయిలు దేవతలు, angels..
కానీ వైజాగ్ అమ్మాయిలు వైజాగ్‌లో
అద్దెకెందుకుంటారు..బయటనుంచి వస్తారు..
బాంబే అమ్మాయిలు blast...I mean..పార్టీ
పిచ్చోళ్ళు..
హైదరాబాద్ అమ్మాయిలు easyగా
loveలో పడేస్తారు..
మీ యింటి చుట్టూ అబ్బాయిలు..
phone calls, trunk calls,
blank calls, alcohols...
meeting, dating, chatting...
irritating...
అదే..ఒక bachelor కుర్రాడు..
నాలాంటివాడికిస్తే..మీరు expect చేసే అద్దె..

సంధ్య లిస్ట్‌లో 3000 మీద pen పెట్టింది..

ఉదయ్: five thousand.. timeకిచ్చేస్తా..

సంధ్య రియాక్షన్..

advance...

Listలో 3 months మీద pen పెట్టింది..

ten monthsది యిచ్చేస్తాను..

సంధ్య రియాక్షన్..

పొద్దునెళ్ళి రాత్రికొస్తాను..

గొణుక్కుంటూ..

and..మీరుండగా ఇంకో girl friend నాకెందుకు

సంధ్య: ఆ...

Manage చేస్తూ..

ఉదయ్: అంటే నాకోసం బయటవాళ్ళు ఎవరూ రారు.. అందుకే..ప్లీజ్..సంధ్యగారు..యిల్లు నాకివ్వండి..నా budgetకి, officeకి nearగా వుండే యిల్లు యిదే..

సంధ్య ఆలోచిస్తోంది..

ఉదయ్: please...

సంధ్య: సరే..రేపు మీరు..

ఉదయ్: సామాన్లేవీ లేవు..ఇంతే..వచ్చేస్తా..

సంధ్య: అది కాదు..రేపు sharp తొమ్మిదింటికి..
ఓ passport size photo...

Flashలో studioలో ఉదయ్ ఫోటో దిగడం...

I.D. proof...

Flashలో licence xerox చేయడం...

appointment letter...

Flashలో computer monitor మీద
Managing Director అని type అయ్యి,
back spaceలో Manager అని type
అయ్యింది..

సంధ్య: surety యివ్వడానికి local వ్యక్తి
ఒకరిని తీసుకురండి..
అన్నీ correctగా వుంటే..
మీ యిద్దరు యిక్కడే వుండొచ్చు..

ఉదయ్: ఇద్దరా..

సంధ్య: మీరు..జమ్మి చెట్టు..

ఉదయ్ happy reaction

-cut to-

Sc.20 Nature Cure Centre I/E-Day

Atmosphere establish చేశాం..
Nature cure కోసం వచ్చిన patients
కనిపిస్తున్నారు..
చూట్టూ చెట్లు..
Cleanగా surroundings వున్నాయి..

ఉదయ్, కృష్ణుడు వస్తున్నారు..

కృష్ణుడు: Suretyయే గదరా..ఎవరో ఒకర్ని మనమే set చేస్తే అయిపోతుంది

ఉదయ్: మావయ్య వున్నప్పుడు వేరే వాళ్ళెందుకురా

అంటూ లోపలికి వచ్చి..

receptionistతో..

ఉదయ్: excuse me..
డాక్టర్ హరిశ్చంద్రప్రసాద్ గారు..

recep: పిలుస్తాను...

అని అవుటయింది..
గోడ మీద లేడీ ఫోటో చూసి..

ఉదయ్: ఏయ్...అమ్మ...

అని ఫోటో దగ్గరికెళ్ళాడు..
ఫోటో కింద 'INDIRA DEVI NATURE
CURE CENTRE' అని రాసుంది

డోర్ దగ్గరనుంచి..

మావయ్య: పర్లేదు..నేను గుర్తున్నానన్నమాట

తిరిగి చూసి..

ఉదయ్ : hi మావయ్యా...

అంటూ దగ్గరికొచ్చి..

how are you?

hug చేసుకుంటూ..

మావయ్య: fine...fine రా...

అని ఉదయ్‌ని చూస్తూ..

ఏంటి..
MD గా charge తీసుకున్నావని విన్నాను..

manage చేస్తూ..

ఉదయ్: అది ఊరికే...

మాపయ్య i am very happyరా...

లోపలికి వస్తూ...
surroundings చూసి..

ఉదయ్: ఏంటి మావయ్యా యిది..
మీరు ఇండియాలో one of the top
surgeons.. తలుచుకుంటే easyగా రోజుకి
five lakhs సంపాదించొచ్చు..
అవన్నీ వదిలేసి ఈ చెట్లూ..ఆకులు..
I mean ..naturopathy ఎందుకు?

డాక్టర్ చిన్నగా నవ్వాడు..
ఏదో చెప్పబోతుంటే..

ఒక lady హడావుడిగా పరిగెత్తుకొచ్చి..

lady: డాక్టర్‌గారూ..డాక్టర్‌గారూ...
మా బాబుకి ఏదో అయింది..
ఒంట్లో అస్సలు బాలేదు..

మావయ్య: అవునా.. ఏమైంది?

lady: పాలు ముట్టుకోవట్లేదు..ఏదైనా తాగిస్తే
వెంటనే వామిటింగ్ అయిపోతోంది..
ఒంటి మీద ఎర్రగా కందిపోయింది..
నిద్ర కూడా సరిగ్గా పోవట్లేదు..
మాటిమాటికీ వులిక్కిపడుతుంటాడు..
పాస్ పొస్తున్నప్పుడు ఒకటే ఏడుపు..
ఎప్పుడు డల్‌గా వుంటాడు..

చాలా coolగా..

మావయ్య: ఇంతేనా..

ఒక్కసారిగా lady reliefగా ఫీలైంది..

ముందు మీరు కూర్చోండి..

అనగానే ఆవిడ కూర్చుంది..

మావయ్య: మీ బాబుకేం కాలేదమ్మా...
చిన్న viral infection..
స్వర్ణ లేహ్యం రాశాను..వుందా?

కంగారులేకుండా..

lady: వుంది..

| | | |
|---|---|---|
| | మావయ్య: | అది మూడు పూటలూ యివ్వు..<br>దాంతోపాటు యిదికూడా యివ్వు.. |
| అని మందిచ్చి.. | | రేపెప్పుడైనా వీలు చూసుకుని బాబుని<br>యిక్కడికి తీసుకురా..ఏం కంగారు లేదు.. |
| పూర్తిగా reliefగా feel అయ్యి.. | lady: | thank you doctor... |
| అని వెళ్ళిపోయింది.. | | |
| ఉదయ్‌తో.. | మావయ్య: | ఆ బాబుకి jaundiceలా అనిపిస్తోంది..<br>కానీ ఆవిడకి చెప్తే కంగారుపడుతుంది..<br>పక్కనున్నవాళ్ళు ఏ tension లేకుండా వుంటే<br>patientకి అదే సగం medication.. |
| ఉదయ్, కృష్ణుడు రియాక్షన్స్.. | | యిన్నేళ్ళ నా experienceలో..<br>patientsని treat చేయడానికి ఏ side<br>effects లేని ఆయుర్వేదం చాలా better అని<br>తెలిసింది...<br>పదేళ్ళుగా ఈ clinicని successfulగా run<br>చేస్తున్నా...<br>ఏ diseaseనైనా మందులకంటే effectiveగా<br>personal attention, human touchతో<br>cure చేయొచ్చు.. |
| ఉదయ్, కృష్ణుడు keenగా వింటున్నారు.. | | మీ అమ్మ విషయంలో కూడా నేను ఒక<br>డాక్టర్‌గా deal చేసి తప్పు చేశాను.. |
| ఉదయ్ రియాక్షన్.. | | మనిషిగా deal చేసుంటే పరిస్థితి<br>వేరేగా వుండేది.. |

| | | |
|---|---|---|
| ఉదయ్ డల్ అయ్యాడు.. | | |
| అది గమనించి.. | మావయ్య: | అవన్నీ పక్కన పెట్టు..ఏంట్రా matter..<br>మీ మావయ్యని వెతుక్కుంటూ వచ్చావు.. |
| | ఉదయ్: | నేనొక చోట paying guestగా దిగుతున్నాను..<br>దానికి మీరొచ్చి surety యివ్వాలి.. |
| | మావయ్య: | అదేంట్రా..అంత పెద్ద బంగ్లా వుండగా<br>paying guest ఏంటి! |
| | కృష్ణుడు: | ఆ..అలా అడగండంకుల్..<br>ఒక అమ్మాయి కోసం ఈ పాట్లన్నీ.. |
| ఉదయ్ సిగ్గుపడ్డాడు.. | | |
| చిన్న smileతో.. | మావయ్య: | ఏంట్రా..లవ్వా.. |
| | ఉదయ్: | అవును మావయ్యా.. |
| చాలా హ్యాపీగా.. | మావయ్య: | Wonderful.. I'm so happy..<br>యిది love అని ఎలా confirm చేశావురా.. |
| | ఉదయ్: | ఆ అమ్మాయిని చూడగానే అదేదో<br>strange feeling.. |
| | మావయ్య: | ఇంతకుముందెప్పుడన్నా యిలా ఫీలయ్యావా.. |

ఉదయ్: లేదు మావయ్యా..
first time అలా అనిపించింది

మావయ్య: అంటే..యిది నీ first love..
very precious...
you're very lucky...
go...go and celebrate this special feeling!!

అని భుజం తట్టాడు..
ఉదయ్ happy reaction...

-cut to-

Sc.21 pb Set Night

సాంగ్ - 2.

OY SONG

-cut to-

| Sc.22 | Heroine House | I/E-Day |
|---|---|---|

Papers పట్టుకుని లేటయిపోతుందన్న కంగారుతో
ఉదయ్ హడావుడిగా యింటి వైపు వచ్చాడు..
చూస్తే..మావయ్య, సంధ్య మాట్లాడుకుంటున్నారు..
ఉదయ్ రియాక్షన్..

| | | |
|---|---|---|
| గొణుక్కుంటూ.. | ఉదయ్: | చచ్చా..మన background అంతా చెప్పేసుంటాడు.. |
| అని దగ్గరికొచ్చాడు.. | | |
| ఉదయ్‌ని చూసి.. | మావయ్య: | ఏంట్రా అసలు విషయం చెప్పలేదా ఈ అమ్మాయికి? |
| షాకయ్యి.. | ఉదయ్: | ఏ విషయం మావయ్యా..! |
| | మావయ్య: | అదే..permission దొరకడానికి లేటవుతుందని.. |
| అని కన్నుకొట్టాడు.. ఉదయ్ relax అయ్యి.. | ఉదయ్: | ఆ..ఆ...కొత్త జాబ్ కదా.. చాలా కష్టపడి బయటపడ్డానండి |
| అని papers సంధ్యకిచ్చాడు.. | | |
| Papers చూసి.. | సంధ్య: | ఏంటి..నువ్వు ఈ companyలో చేరావా..! |

| | | |
|---|---|---|
| | ఉదయ్: | అవునండీ..మా MD చాలా strict..<br>పెద్దపులి... |
| | సంధ్య: | తొక్కేంకాదూ..వెళ్ళి నా పేరు చెప్పు..<br>మ్యావ్ మ్యావ్ అంటాడు.. |
| ఉదయ్, మావయ్య రియాక్షన్స్.. | | |
| | | నా యిల్లు లాక్కుందామని చూశాడు..<br>కోర్టులో case వేసేసరికి settlementకి<br>దిగొచ్చాడు..డబ్బు పొగరు ఎదవకి.. |
| ఉదయ్ రియాక్షన్..<br>మావయ్య చిన్నగా నవ్వుకున్నాడు.. | | |
| Topic కట్ చేస్తూ.. | ఉదయ్: | ఆ..ఇప్పుడెందుకులెండి అవన్నీ.. |
| | సంధ్య: | వాడు గానీ వాడి చుట్టాలెవరైనా... |
| సంధ్యతో.. | మావయ్య: | నేను బయల్దేరతానమ్మా.. |
| అని ఉదయ్‌తో.. | | all the best రా.. |
| అని మావయ్య బయల్దేరుతుంటే.. | | |
| | సంధ్య: | అప్పుడప్పుడొస్తుండండి... |
| | మావయ్య: | అలాగే... |
| అని వెళ్ళిపోయాడు.. | | |

ఉదయ్‌తో..

సంధ్య: యిప్పుడర్థమైంది..
ఈ కంపెనీలో చేస్తున్నావు కాబట్టే
ఆ రోజు రౌడీలు నువ్వు చెప్పగానే
వెళ్లిపోయారు...నేనింకా నీ గురించి చాలా
గొప్పగా అనుకున్నా...

ఉదయ్ రియాక్షన్..

ఉదయ్‌కి తాళాలిస్తూ...

సంధ్య: పండగ చేస్కో...

ఉదయ్ రియాక్షన్...

-cut to-

Sc.23 Sunil House I/E-Day

సప్తగిరి ఒక సైకిల్‌లో ఫాస్ట్‌గా వచ్చి..
సునీల్ యింటి ముందు సైకిల్ పడేసి
హడావుడిగా వచ్చి..
తలుపుకొడుతూ..

సప్తగిరి: గురూజీ..గురూజీ..

రెస్పాన్స్ లేదు...
అటు యిటు చూసి ఫోన్ చేశాడు...
లోపలినుంచి ఛత్రపతి రింగ్‌టోన్ వినిపించింది...
మూడుసార్లు తలుపులు ఓపెన్ అయ్యాయి..
చేతిలో ఫోన్‌తో అభిషేక్ intro..

ఫోన్ కట్ చేసి... అభిషేక్: ఏంట్రా..

సప్తగిరి: నావల్ల కాదు గురూజీ..
• LIC policyలు అమ్మడం నావల్ల కాదు..

అభిషేక్: నావల్ల కాదు అనుకుంటే ఈ అభిషేక్ యింత
వాడయ్యేవాడు కాదు..
అభిషేక్.. షేకాడిస్తా

సప్తగిరి: పాలసీలు తీసుకోమంటే జనాలు తిడుతున్నారు
గురూజీ..అందుకే..

అభిషేక్: Insurance అంటేనే చావు కబురు చల్లగా
చెప్పడం..అదొక ఆర్ట్..
చూడు..నా customers

అని ఒక వైపు చూపించాడు..

అక్కడ ఒక well built, well maintained
స్మశానం వుంది.. అందులో cement తో కట్టిన
సమాధులున్నాయి..

సమాధుల వైపు చూపిస్తూ..

అభిషేక్: గురవారెడ్డి, దామోదర్, హరీష్..
వీళ్ళంతా ముందు నన్ను తిట్టినవాళ్ళే..
ఇప్పుడు చూడు ఎంత హాయిగా పడుకున్నారో
ప్రాబ్లం వస్తే అందుబాటులో వుంటావా అని
అడిగారు..వున్నాను..
ఒక్కళ్ళు కూడా complaint చేయలేదు..
that is my track record..
నీకు preparation లేదు..
అది ప్రాబ్లం

సప్తగిరి: preparation ఏంటి గురూజీ..

-cut to-

Sc.24 Municipal Tap Area Ext/Day

సునీల్, సప్తగిరి ఎంటరయ్యారు..
కొంతమంది లేడీస్ బిందెలు పెట్టుకుని
నీళ్ళ కోసం వెయిట్ చేస్తున్నారు..

సప్తగిరితో..

అభిషేక్: Daily morning field కి వెళ్ళబోయేముందు
వీళ్ళని కెలికి తిట్లు తిన్నావంటే నీకు
customers తిట్లు చాక్లెట్లలా వుంటాయి..

సప్తగిరి: కానీ ఊరికే తిట్టమంటే తిట్టరు కదా గురూజీ..

అభిషేక్: లేడీస్‌ని ఏది అడక్కూడదో అది అడిగితే
గ్యారెంటీగా తిడతారు..
అభిషేక్.. షేకాడిస్తా..పద

అని లేడీస్ దగ్గరికొచ్చి..

అభిషేక్: లేడీస్..good morning!
చిన్న information..

అని సప్తగిరిని పిలిచి..

ఈ కాలనీలో మీలా కాకుండా కొంచెం
అందమైన అమ్మాయిలు ఎక్కడుంటారు?

అమ్మాయిలు: రేయ్...

ఒకమ్మాయి: కర్రోడా..పొద్దున్న చూస్తే రాత్రి కల్లోకొస్తావ్..
నీకు అందమైన అమ్మాయిలు కావాలా..

అభిషేక్: నేను కల్లోకొస్తానా..
that means I am a dream boy

అమ్మాయి: Dream boy కాదురా.. నువ్వు room boy

| | | |
|---|---|---|
| సప్తగిరిని చూపిస్తూ.. | అభిషేక్: | మరి వీడు? |
| సప్తగిరిని చూస్తూ.. | అమ్మాయి: | అడుక్కుతినే ఎదవ.. |
| సప్తగిరి రియాక్షన్.. | | |
| | అభిషేక్: | నిజంగానా..యింకా.. |
| | అమ్మాయి: | ఏషాలేత్తన్నావా..కోసి కారం పెడతా..<br>వెయ్యిరూపాయలకి రూపాయిబిళ్ళలు జేబులో వేసుకుని తిరిగే ఎదవా..<br>wash basinలో స్నానం చేసే శుంఠా..<br>ఆరేసిన లంగాలు ఎత్తుకెళ్ళి చొక్కాలు కుట్టించుకునే చవటా.. |
| సప్తగిరిని చూపిస్తూ.. | అభిషేక్: | మరి వీడు? |
| సప్తగిరిని చూస్తూ.. | అమ్మాయి: | పారేసిన సిగరెట్ పీకలు ఏరుకుని తాగే లేకినాయాల.. |
| | సప్తగిరి: | మీకెలా తెలుసు.. |
| | అభిషేక్: | అది.. enjoy చెయ్.. |
| | అమ్మాయి: | ఏంట్రా ఎంజాయి...<br>గంజాయి ఆకుల్తో పప్పు చేసుకుని తినే మొహం నువ్వా.. |
| సునీల్ నవ్వుకుంటూ తిట్లు ఎంజాయ్ చేస్తున్నాడు..<br>సప్తగిరి ఇబ్బందిగా ఫీలవుతున్నాడు.. | | డబ్బుకి గాడిద మీద ఊరేగే చెత్తనాయాలా.. |
| | అభిషేక్: | Donkey... మరి వీడు? |

సప్తగిరిని చూస్తూ.. అమ్మాయి: కుక్కల బండిలో పడుకునే చవట..

సునీల్ నవ్వుతుంటే సప్తగిరి వింతగా
చూస్తున్నాడు...
ఇంతలో నీళ్లొచ్చాయి..

. అమ్మాయి: ఛీఛీ..చెత్త మొహాలు..చెత్త మొహాలు..

లేడీస్ నీళ్ళు పట్టుకోవడంలో బిజీ అయ్యారు..

సప్తగిరితో.. అభిషేక్: How are you feeling?

సప్తగిరి: గురూజీ...ఏదో తెలియని ధైర్యం..

అభిషేక్: ఇప్పుడెళ్ళి పాలసీలు తీసుకోమని అడుగు..

సప్తగిరి పక్కనే ఫోన్ మాట్లాడుతున్న
ఒకతని దగ్గరికెళ్ళి..

సప్తగిరి: సార్...LIC policy..

అతను: ఫోన్ మాట్లాడుతున్నా కనిపించట్లేదా..
గుడ్డినాయాలా..

సప్తగిరి నవ్వుతూ..
సునీల్‌ని చూశాడు..
ఇద్దరూ thumbs up చేశారు..

-cut to-

Sc.25 Heroine House Int/Eve

ఉదయ్ నిద్ర లేచి ఒళ్ళు విరుచుకున్నాడు..
ఫోన్ చూస్తే అందులో కృష్ణ missed calls...
ఫోన్ చేశాడు...

కృష్ణుడు: రేయ్..ఏంట్రా మొద్దు నిద్ర..

చాలా happy moodలో.. ఉదయ్: ఏం చెప్పనురా..
కొత్త place అని కూడా లేకుండా భలే నిద్ర పట్టింది..
lifeలో నాకింకేం వద్దురా...
ఈ యిల్లు..సంధ్య..నేను..happyగా love చేసుకుంటూ settle అయిపోతా..
మాకెవ్వరూ అడ్డురారు..

ఉదయ్ ఫోన్‌లో మాట్లాడుతూ కిందికి దిగాడు..
Fridgeలోంచి bottle తీసి నీళ్ళు తాగుతూ ఒక వైపు చూసి షాకయ్యాడు..
ముగ్గురు అమ్మాయిలు...11, 9, 7 ఏళ్ళు..

వాళ్ళని చూస్తూ .. ఉదయ్: అమ్మనీయమ్మా..

కృష్ణుడు: ఏవయింద్రా..

ఉదయ్: ఇంట్లో ముగ్గురమ్మాయిలు..
small, medium, large...
యిల్లు నాకిచ్చినట్టే యిచ్చి యింకా interviews conduct చేస్తున్నట్టుంది..
నీకు తర్వాత చేస్తా...

అని కట్ చేశాడు

| | | |
|---|---|---|
| పిల్లల దగ్గరికెళ్తూ.. | | |
| | ఉదయ్: | ఎవరమ్మా మీరు..?<br>poster చూసి వచ్చారా..<br>యిల్లు నాకిచ్చేశారు..<br>బయల్దేరండి..బయల్దేరండి.. |
| బెడ్‌రూంలోంచి వస్తూ.. | వాణి: | హలో..వీళ్ళు నా పిల్లలు |
| వాణిని చూసి షాక్‌తో.. | ఉదయ్: | అసలు మీరెవరు?! |
| బయటికొస్తూ.. | సంధ్య: | నా best friend.. |
| | ఉదయ్: | అవునా..ఈ ముగ్గురూ నీ పిల్లలా..!<br>amazing! |
| ఉదయ్ వాళ్ళకి chewing gum offer చేస్తూ.. | | |
| | ఉదయ్: | take it.. |
| | సంధ్య: | వాళ్ళని చెడగొట్టొద్దు..<br>సత్యని కొంచెం station దగ్గర దింపిరా.. |
| | ఉదయ్: | ok..cool |
| | సంధ్య: | నా bike తీసుకెళ్ళు.. |
| అని ఉదయ్‌కి helmet యిస్తూ.. | | |
| | | పండగ చేస్కో... |
| ఉదయ్ రియాక్షన్... | | |

ఉదయ్, వాణి బయటికొచ్చారు..
TVS 50 కనిపించింది..
దాన్ని చూసి...
రియాక్షన్ యిచ్చి...

ఉదయ్: is this what she called a bike..!

-cut to-

Sc. 26 Roads, Vizag Ext/Eve

ఉదయ్ బండి నడుపుతున్నాడు..
వాణి వెనక కూర్చునివుంది..

ఉదయ్: ఏవండీ..మిమ్మల్నొకటి అడగొచ్చా..?

వాణి: ఏంటి?

ఉదయ్: మీ ఫ్రెండ్ మీద ఏ doubt లేదా మీకు?

సంధ్య: ఏ...?

ఉదయ్: ఏం లేదు..
ఒక కుర్రాడు...తనతో పాటు యింట్లో
paying guest గా వుంటున్నాడు...
మీరేమో ఏం అడక్కుండా వెళ్ళిపోతున్నారు..

చిన్నగా నవ్వి..

వాణి: సంధ్య మీద డౌటా..
i know her for ten years..
తన individuality.. తన character..
నాకు చాలా యిష్టం.. అందుకే ప్రతి
vacationకి నా పిల్లల్ని యిక్కడ
వదిలివెళ్తుంటా..వాళ్ళు సంధ్యని చూసి
నేర్చుకోవాలని...

-cut to-

Sc. 26A Rly. Station Ext/Eve

ఉదయ్, వాణి stationకి వచ్చారు..
వాణి దిగింది..

| | | |
|---|---|---|
| ఉదయ్‌ని చూస్తూ.. | వాణి: | అయినా సంధ్యకి ఒక ideal husband list వుంది.. |
| ఉదయ్ రియాక్షన్.. | ఉదయ్: | what?! |
| | వాణి: | కుర్రాడికి వుండాల్సిన qualities అన్నీ లిస్ట్ రాసి పెట్టుకుంది.. అందులో ఏ ఒక్క quality కూడా నీ దగ్గర లేదు.. so, light తీస్కో.. |
| ఉదయ్ షాకయ్యి చూస్తున్నాడు.. | | |
| | | ఇంకో విషయం..అలాంటి qualities వున్న అబ్బాయిని already చూసి పెట్టాను.. next month నేనొస్తున్నప్పుడు తనని తీసుకొచ్చి సంధ్యకి పరిచయం చేస్తా..bye |

ఉదయ్ tension reaction...

-cut to-

Sc. 27 Heroine House Ext-Int/Eve

ఉదయ్ బండి park చేసి హడావుడిగా
లోపలికొచ్చాడు..
పిల్లలు ఆడుకుంటున్నారు...
ఉదయ్ రెస్ట్‌లెస్‌గా అటు యిటు తిరుగుతూ..
లిస్ట్ కోసం పేపర్స్ అవీ వెతికి...
సంధ్య రూం వైపు వెళ్ళి...ఆగి..

| | | |
|---|---|---|
| | ఉదయ్ | ఛ..ఈ లిస్టులన్నీ లోపల పెట్టుంటుంది...<br>మనకేమో no entry...<br>ఎవరు help చేస్తారబ్బా... |

అంటూ చూస్తే...
అడుకుంటున్న పిల్లలు దేవతల
getupsలో కనిపించారు..
ఉదయ్ రియాక్షన్...

| | | |
|---|---|---|
| స్నానానికి వెళ్తూ ఉదయ్‌తో.. | సంధ్య | స్నానం అవ్వగానే dinner చేసేద్దాం..<br>daily తొందరగా పడుకోవాలి..తొందరగా<br>లేవాలి... |

అని వెళ్తుంటే..

| | | |
|---|---|---|
| | ఉదయ్ | సంధ్యగారు... |

సంధ్య చూసింది...

| | | |
|---|---|---|
| ఎగ్జాజెరేటెడ్‌గా యాక్షన్ చేస్తూ... | ఉదయ్ | all the best |

సంధ్య రియాక్టయి లోపలికి వెళ్ళి
తలుపేసుకుంది..

పిల్లల దగ్గరికొచ్చి...

| | | |
|---|---|---|
| | ఉదయ్ | hi girls |
| | శ్రీ | hi.. |
| | భాగ్య | నువ్వుండవే...చిన్నపిల్లవి... |
| | శ్రీ | నేనేం చిన్నపిల్లని కాదు... |
| ఉదయ్‌తో.. | భాగ్య | చూడు బాబు.. మేం strangersతో ఎక్కువగా మాట్లాడం.. |
| | ఉదయ్ | అయితే..నా పేరు ఉదయ్.. మీ పేర్లేంటి? |
| ఎవరూ రియాక్టవలేదు.. శ్రీని చూసి | | నన్ను చూసి భయపడ్డానికి నువ్వేమన్నా చిన్నపిల్లవా..you are grown up raa.. |
| చిన్నపిల్ల.. | శ్రీ: | కదా..i am శ్రీలక్ష్మి.. శ్రీ అంటారు.. |
| రెండోపిల్లని చూపిస్తూ.. | | విజయలక్ష్మి..విజ్జి.. |
| పెద్దపిల్లని చూపిస్తూ.. | | భాగ్యలక్ష్మి... |
| | ఉదయ్ | బజ్జి.. |

| | | |
|---|---|---|
| | భాగ్య | ఏయ్...నాకు nicknames లేవు..<br>just భాగ్యలక్ష్మి... |
| | ఉదయ్ | అబ్బా..same సంధ్య లాగే.. |
| | శ్రీ | కదా.. |
| భాగ్య చిన్న smileతో లేచి వెళ్ళిపోయింది.. | | |
| | శ్రీ | దాని weak point మీద కొట్టావ్..<br>అది సంధ్యక్క అని తెగ ఫీలవుతుంది.. |
| | ఉదయ్ | super matter చెప్పావ్..యింక చూడు.. |
| అని భాగ్య వెళ్ళిన వైపు వెళ్తూ.. | | సంధ్యా..సంధ్యా... |
| అని పిలిచాడు..<br>భాగ్య చూసింది.. | | |
| భాగ్యతో... | ఉదయ్ | sorry..suddenగా చూసి సంధ్య అనుకున్నా.. |
| | భాగ్య | మీరు మరీ నన్ను.. |
| అనీ సిగ్గుపడింది.. | | |
| | ఉదయ్ | మీరు....అబ్బబ్బబ్బా...ఆ respect...<br>ఆ manners...same to same.. |
| భాగ్య తెగ ఫీలయిపోతూ.. | భాగ్య | నిజంగానా... |

ఉదయ్	నిజంగానే...కానీ సంధ్యలాగా నీకు ideal
husband list వుండే chance లేదులే...

భాగ్య	ఎందుకు లేదు...నాది కూడా అదే list..
అబ్బాయి minimum six feet వుండాలి..
అబద్ధాలు చెప్పకూడదు...

ఉదయ్ reactions..ఒక్కొక్క pointకి..

దేవుడి భక్తి వుండాలి..
smoking, drinking లాంటి bad habits
వుండకూడదు..
ఇంటి పనులు lightగా తెలుసుండాలి..
పుట్టుకతో డబ్బుకలవాడు అవ్వకూడదు..
పెద్ద family వుండాలి..
compulsory post graduate..
sense of humour వుండాలి
అన్నింటికంటే important..
ఆ beachలో వున్న anchor
మోసుకొచ్చి యింటి ముందు పెట్టేంత
strength వుండాలి...

-cut to-

Sc. 28 | Beach | Ext/Night

Anchor మీద ఓపెన్ చేస్తే....
ఉదయ్ దాన్ని move చేయడానికి try చేసి..

ఉదయ్ — అబ్బా..impossible...move చేయడానికే రావట్లేదు..యింక దీన్నెలా మోస్తాంరా...

అని కూర్చుని మందు తాగడం
start చేశాడు...

కృష్ణుడు — అయినా అదేం చెత్త listరా బాబు..
ఒక్కటి కూడా నీకు set అయ్యేది లేదు..

Bottoms-upలో ఉదయ్ రెండో peg
కూడా తాగేశాడు...

నాకు మొదటినుంచి ఈ అమ్మాయి
విషయంలో ఏదో కొడుతూనే వుందిరా...

మూడో peg start చేస్తూ..

ఉదయ్ — కళ్ళు పోతాయిరా...అమ్మాయి super కాబట్టి
యింత super list పెట్టుకుంది...
అందులో వున్న ఒక్కొక్క quality
నాలో వుందని నిరూపిస్తా....

అని మూడో peg తాగేశాడు..
kick ఎక్కింది...
anchor ని చూస్తూ...

ఇదెంత పనిరా.. easyగా మోసేస్తా..

ఉదయ్ anchor ఎత్తడానికి try చేసి
కిందపడ్డాడు..
Reaction…
కళ్ళు మూసుకున్నాడు…

-cut to-

Sc. 29, ('A, 'B, 'C) Heroine House I-E/Mor

| | | |
|---|---|---|
| Closeలో... | సంధ్య: | ఇంక లే చాలు... |
| రివీల్ చేస్తే సంధ్య శ్రీని forcefulగా bed మీదినుంచి లేపింది... బయటికొస్తుంటే... | | |
| | శ్రీ: | అక్కా.. ఇంకాసేపక్కా...please... |
| | సంధ్య: | పొద్దునే లేచి yoga చేస్తే చాలా మంచిది.. చూడు..అందరం రెడీ అయ్యాం.. |
| | శ్రీ: | మరి పైనున్న ఉదయ్... |
| సంధ్య చిన్న రియాక్షన్..ఏం చేయాలో తెలీక.. పైకి చూసి.. | | |
| | సంధ్య: | ఓయ్..ఓయ్... |
| అని పిలిచింది... మంచం మీదున్న ఉదయ్ టక్కున లేచి.. గంట తీసుకుని హడావుడిగా బాల్కనీలోకి వచ్చి.. | | |
| ఆవలిస్తూ... | ఉదయ్: | ఆ...yaa... |
| | సంధ్య: | పడుకునివున్నారా... |
| గంట కొడుతూ... | ఉదయ్: | యిప్పుడే పూజయింది.. |

సంధ్య: అయితే రండి.. yoga చేద్దాం

ఉదయ్: ఇది listలో లేదే...

సంధ్య: ఆ...

ఉదయ్: ఆ...వస్తున్నా..

అని గంటని table fanకి తగిలించి
తొందర తొందరగా రెడీ అయ్యాడు...

-cut to-

Sc. 29D Heroine House Ext/Mor

Nurseryలో...

సంధ్య: పొద్దున్నే చెట్లు oxygen వదులుతాయి..
అది పీలిస్తే మనకి మంచిది..

చెయ్యెత్తి..

ఉదయ్: doubt...
మరి మనం వదిలే carbon dioxide వాటికి
danger కదా...

శ్రీ నవ్వింది..

భాగ్య: అవి carbon dioxideనే పీల్చుకుంటాయి..

ఉదయ్: ఓ...

అని మొక్కల దగ్గరికెళ్ళి గట్టిగా
గాలి పీల్చాడు..

ఉదయ్‌తో...

సంధ్య: మీకసలు yoga వచ్చా...?

ఉదయ్: వచ్చా ఏంటండి...నేర్పించేవాణ్ణి...
నేను post graduation చేసేటప్పుడు బాగా strongగా వుండేవాణ్ణి.. అంటే bad habits లేకపోతే strongగా వుంటాం కదా... మా family members నా దగ్గరే yoga నేర్చుకున్నారు... మా మావయ్యలు, బాబాయిలు..అందరు... మా పదకొండో పెదనాన్నకి, నాల్గో బాబాయికి ఎప్పుడూ గొడవ..ఎందుకంటే మా ఆరో పిన్ని పొట్టిగావుండేది...నేను అమెకి yoga నేర్పించాను.. రోజుకి రెండు సార్లు చేసి ten feet అయ్యింది.. తర్వాత waterలో swimming చేసి shrink అయి six feet అయ్యిందనుకోండి..

సంధ్య: అవును..మీరు post graduation ఏ subjectలో చేశారు?

ఉదయ్: b.com చదివేటప్పుడు summer vacationలో mba books తెచ్చుకుని చదివేశాను...అందుకే easyగా post graduate అయిపోయాను...

పిల్లలతో... kids..! మీక్కూడా next year text books తెచ్చిస్తాను..holidays waste చేయకుండా చదివేయాలి సరేనా...

పిల్లల రియాక్షన్...

సంధ్య: very good...మీరు వీళ్ళకి yoga నేర్పించండి..

అని సంధ్య move అయింది...

పిల్లలు కోపంగా ఉదయ్‌ని చూస్తున్నారు...

సంధ్యకి వినబడేట్టు... ఉదయ్: ok kids...
ఇప్పుడు నేను చూపించే లంబాసనం చేస్తే
daily one inch పెరుగుతారు..
అది చేసి నేను త్వరలో six feet
అవ్వబోతున్నా...

సంధ్య out అయింది..

watch this...
ఈ చెయ్యి యిక్కడినుంచి....యిలా...
తర్వాత ఒక కాలు యిలా ఎత్తి...

పిల్లలు ఉదయ్‌ని తల తిప్పి...
అతను చేసేది చూస్తున్నారు...
రియాక్షన్స్...

నాలుక బయటపెట్టి..వీపుని గీక్కుని..
పొట్ట లోపలికి అని..యిలా...
ఆ కుండీని పక్కకి జరిపి..యిలా...యిలా..
యింకాస్త..

అని చేసి ఉదయ్ lock అయిపోయి...

ఆ....ఆ....

అని గట్టిగా అరిచాడు..

భాగ్య ఆ అరుపు కూడా ఆసనంలో వుందా...

ఉదయ్ కాదు..కాదు..body lock అయిపోయింది...
తియ్యండి...please

పిల్లలు పెద్దగా నవ్వారు...

ఉదయ్: please...help me...please...

భాగ్య yoga ఒంటికి చాలా మంచిది...

అని భాగ్య, విజ్జీ నవ్వుతూ వెళ్ళిపోయారు...

చిన్నపిల్ల శ్రీ ఆగి ఉదయ్ దగ్గరికొచ్చి
lock విడదీసింది...

ఉదయ్: thanks..
దేంతో అయినా పెట్టుకోవచ్చుగానీ
yogaతో పెట్టుకోవద్దు...

-cut to-

Sc. 30 Heroine House Int/Day

ఉదయ్ fresh up అయ్యి వచ్చాడు..
(branded dress లో)..
Dining table దగ్గర సంధ్య, పిల్లలు
భోజనానికి కూర్చున్నారు..
ఉదయ్ వచ్చి join అయ్యాడు...
సంధ్య ముద్ద కలుపుకుని కళ్లకద్దుకుని
తింది..
భాగ్యలక్ష్మి కూడా అలాగే చేసింది..
చేతిలో ముద్ద లేదు..
కళ్ళజోడుకి అంటుకుంది..
ముద్ద తీసి అటూయిటూ చూసి
నోట్లో వేసుకుంది..
శ్రీ చూసి నవ్వుకుంది..

విజ్జి: సంధ్యక్కా...రసం pass చేయవా..
ఉదయ్ అన్నయ్యా water...

ఉదయ్: no...ఉదయ్ అనండి అంతే..
నన్ను అన్నయ్య అని ఇద్దరమ్మాయిలు పిలిచారు..
వాళ్ళు tenth class two times fail
అయ్యారు తెలుసా..
నాకిలాంటి sentiments చాలా ఎక్కువ
సంధ్యగారు..మా చిన తాత..అదే..మా తాత
younger brother.. ఒకసారి ఊరికెళ్తుంటే
నేను తుమ్మాను..వెళ్ళొద్దు అంటే వెళ్ళాడు..
రాలేదు..

సంధ్య: ఏమైంది?

| | | |
|---|---|---|
| | ఉదయ్: | అంటే ఆయన వెళ్ళింది railway stationకి..<br>train ఎక్కి వాళ్ళ ఊరెళ్ళిపోయాడు.. |
| సంధ్య రియాక్షన్... | | |
| సంధ్యతో... | | మీరు తినట్లేదేంటి? |
| | భాగ్య | అక్క యివాళ ఒక పొద్దు...సాయిబాబా.. |
| | శ్రీ | రేపు వైభవ లక్ష్మి... |
| | ఉదయ్ | ఎల్లుండి..? |
| సంధ్య కోపంగా చూసింది.. | | |
| మేనేజ్ చేస్తూ.. | ఉదయ్ | ఆ..ఏంటివాళ special? |
| | శ్రీ: | N.V. లేదు.. వైజాగ్ సముద్రంలో ఎన్నో<br>చేపలున్నాయి మనింట్లో ఒక్కటి కూడా లేదు.. |
| disappoint అవుతూ.. | ఉదయ్: | అవునా...ఛ... |
| | సంధ్య: | non veg తింటే మెదడు మొద్దుబారుతుంది... |
| | ఉదయ్: | correct..correct..<br>అందుకే, koreans వండేటప్పుడు brain<br>తీసి పక్కన పెట్టేస్తారు |
| సంధ్య కోపంగా చూసింది... | | |
| | | just joke అండి..<br>నా sense of humourకి flat అయ్యి మా<br>నాలుగో అత్త ఈ t-shirt కొనిచ్చింది.. |

ఉదయ్ t-shirt మీద armani అని రాసుంది..

| | | |
|---|---|---|
| అది చూసి.. | భాగ్య: | armani అంటే చాలా costly brand కదా ఉదయ్.. |
| ఉదయ్ రియాక్షన్... | | |
| | సంధ్య: | అబ్బా...యివి duplicate అమ్మా.. హైదరాబాద్ తిరుమల్‌గిరిలో అన్ని brandsకి duplicates దొరుకుతాయంట.. |
| | ఉదయ్: | భలే కనిపెట్టారండి..నేనెలా manage చెయ్యాలా అని tension పడుతున్నాను.. |
| టేబుల్ మీద ఉదయ్ ఫోన్ చూసి.. పిల్లలతో.. | | |
| | సంధ్య: | అది కూడా చైనా ఫోన్ అయ్యుంటుంది... |
| | ఉదయ్: | yeah..yeah.. |
| అని టేబుల్ మీదున్న ఫోన్ pocketలో పెట్టుకుంటూ.. | | |
| | | రసం అదిరిపోయిందండి... |
| అని లేచాడు... | | |
| | సంధ్య: | పెరుగుతో తినరా..? |
| | ఉదయ్ | వద్దండి... |
| | సంధ్య | బావుంటుంది... |
| | ఉదయ్: | guarantee వుందా... |

సంధ్య రియాక్షన్...

లేచి వెళ్ళి చేయి కడుక్కుంటూ...

ఉదయ్: అది పుల్లగా వుండొచ్చు.. చప్పగా వుండొచ్చు..
అప్పుడు ఇదే feeling వుంటుందన్న
guarantee లేదు..
అలా జరిగి taste పాడుచేసుకోవడం కంటే
రసంతో ఆపేయడం better కదా...
ఈ short and sweet moments చాలు..

సంధ్య రియాక్షన్...

-cut to-

Sc. 31 Hero's Room Int/Morn

గదిలో ఉదయ్ పడుకునివున్నాడు...

ఓ.బి: ఓయ్...

అని సంధ్య voice వినిపించి..
టక్కున కళ్ళు తెరిచి..
పక్కనున్న గంట తీసి వాయించాడు..

సంధ్య ఓ.బి: పదిన్నరైంది...యింకా ఆఫీసుకెళ్ళలేదా...

ఉదయ్: ఆ...వెళ్తున్నా...వెళ్తున్నా...

అని లేచి గంట table fanకి తగిలించాడు..

towel తీసుకుని bathroomకి వెళ్తూ..

బద్ధకంగా... అబ్బా...రోజూ ఏం స్నానం చేస్తాం

అని బట్టలేసుకున్నాడు...

-cut to-

Sc. 31A — Heroine House — Int/Morn

ఉదయ్ కిందికి దిగుతూ...
సంధ్య కోసం చూశాడు..
కనిపించింది..

ఫోన్లో..

ఉదయ్: ఇక్కడ చాలా బావుంది నాన్నా...బాబాయ్‌ని, పిన్నిని అడిగానని చెప్పు...లీవా...కుదరదు నాన్నా...నాకూ చూడాలనివుంది...

సంధ్య రియాక్షన్...

ఏం చేద్దాం...చూస్తాలే...bye...

అని కట్ చేసి..

సంధ్యతో..

ఉదయ్: వీళ్ళకి అర్థం కాదండి..మొన్నే కదా jobలో చేరాను..అప్పుడే leave పెట్టి రమ్మంటున్నారు.. ఎలా కదురుతుంది చెప్పండి...

సంధ్య: మీరు వెళ్ళలేకపోతే వాళ్ళనే యిక్కడికి రమ్మనండి...

ఉదయ్: అయ్యో మీకెందుకండి శ్రమ.. పైగా ఒకళ్ళా యిద్దరా......

సంధ్య: నాకేం శ్రమ వుండదు..అంత పెద్ద family
అంటే నాకు చాలా యిష్టం..
ఈ sunday నేను freeగానే వుంటాను..
వాళ్ళని భోజనానికి రమ్మని చెప్పండి..

ఉదయ్ వద్దండి..

సంధ్య ప్రేమించేవాళ్ళని దొరకమన్నా దొరకరు...
యింక మీరు మాట్లాడకండి..
వాళ్ళని రమ్మని చెప్పండి...అంతే..

ఉదయ్ రియాక్షన్...

-cut to-

Sc. 32, 32A Colony Street Ext/Day

Footpath మీద నాలుగైదు సిగరెట్
ముక్కలున్నాయి...
సందు చివర సిగరెట్ తాగుతూ...
ఫోన్ చేసి...

ఉదయ్: ఏం చేస్తున్నావురా...?

guest house jacuzziలో ఫోన్లో...

కృష్ణుడు: నీ యింట్లో..నీ bathroomలో..
happyగా స్నానం చేస్తున్నా...

ఉదయ్: రేయ్... నాకు urgentగా ఒక familyని
set చెయ్యి...అందరూ నాలా classగా వుండాలి

కృష్ణుడు: అంటే!

ఉదయ్: simple...నీలా వుండకూడదు...

కృష్ణుడు: arrange చేసేస్తా...పట్టుకొచ్చేస్తా

ఉదయ్: చంపేస్తా...ముందు నేను చూడాలి..
ok చెయ్యాలి

కృష్ణుడు: సరే సరే...

ఉదయ్: అసలే job అని చెప్పి అనవసరంగా యిరుక్కున్నా..ఏ కాలేజో చెప్పుంటే summer vacation అని happyగా యింట్లోనే వుండేవాణ్ణి..రోజూ ఈ officeకెళ్ళే headache వుండేది కాదు...

అని చూస్తే కొంతదూరంలో నాన్సీ రోడ్డు క్రాస్ చేసి ఆటో ఎక్కింది...

నాన్సీని చూసి... ఉదయ్: idea..!!

-cut to-

Sc. 33 Heroine House Ext/Day

ఉదయ్ యింటికొచ్చాడు...

ఉదయ్‌ని చూసి...

సంధ్య: ఏంటి... సెలవు పెట్టారా...?

ఉదయ్: యిచ్చారు

సంధ్య: కారణం?

ఉదయ్: దారుణం..
మా receptionist నాన్సీ...లావుగా
వుంటుంది..బాగా తింటుంది...రోజూలాగే ఈ
రోజు ready అయ్యి బైటికొచ్చింది...ఆటో
ఎక్కుదామని రోడ్డు cross చేస్తుంటే bus నాన్సీ
మీదకెక్కింది

సంధ్య: దేవుడా...

ఉదయ్: అదే తనన్న ఆఖరి మాట...
nancy పేరు యింక నా mobile
phone bookలో వుండదు...you know...
accidentలో తల రెండు ముక్కలైంది...
cremation కెళ్ళి console చేసి వస్తున్నా..
poor nancy...

శ్రీ: ఎవరు నాన్సీ? ఏమైంది?

ఉదయ్: road cross చేస్తుంటే..

సంధ్య: ఏంలేదు..నువ్వు లోపలికెళ్ళు

శ్రీ వెళ్ళింది..

పిల్లలకి ఏది చెప్పాలో, ఏది చెప్పకూడదో
మీకు తెలీదా...ఒకవేళ యిలాంటి విషయం
చెప్పాల్సొస్తే దానికో పద్ధతుంది..
యిలా చెప్తే వాళ్ళ mindలో life long
disturbanceలా వుండిపోతుంది...
రాత్రి పూట పిచ్చికలలొస్తాయి...
మీరు కూడా పడుకునే ముందు దిండు
కింద కత్తి పెట్టుకోండి...పీడకలలు రావు...

ఉదయ్ రియాక్షన్...

ముందెళ్ళి స్నానం చెయ్యండి...

ఉదయ్: ఆ...నేను చెయ్యలేదనుకుంటున్నారా ఏంటి!

సంధ్య: cremationకెళ్ళొచ్చారు కదా అందుకే...

ఉదయ్ రియాక్షన్...
కట్ చేస్తే...

నర్సరీలో ఉదయ్ pipeతో స్నానం
చేస్తున్నాడు...

ఉదయ్: finally...సంధ్యతో time spend చేసే
chance దొరికింది..

అనుకుంటూ చూస్తే సంధ్య, పిల్లలు
బయటికెళ్తున్నారు...

షాకయ్యి..

ఉదయ్: ఎక్కడికి?

సంధ్య: వెళ్ళేటప్పుడు ఎక్కడికని అడక్కూడదు...

ఉదయ్: నేను కూడా రావొచ్చా?

శ్రీ: ladies matter...gents not allowed

అని వాళ్ళు వెళ్ళిపోయారు

ఉదయ్ డల్ అయ్యాడు

-cut to-

Sc. 34 Beach Ext/Night

Anchor మీద ఓపెన్ చేస్తే....
ఉదయ్ దాన్ని move చేయడానికి try చేసి..

ఉదయ్ అబ్బా..impossible...దీన్నెలా మోస్తాంరా..

అని కూర్చున్నాడు..
శ్రీలక్ష్మి beer open చేసి ఉదయ్‌కిచ్చింది..
కృష్ణుడు already తాగున్నాడు...

సగం తాగి..

ఉదయ్: రేయ్...సంధ్య too good రా..
దేవుడి భక్తి...సాయిబాబా కోసం ఒక పొద్దు..
అబ్బో...ఒక్కో దేవుడికి ఒక్కో రోజు
appointment యిచ్చేసిందిరా...
మనం lifeలో దేవుడికి దణ్ణం పెట్టలేదు..

కృష్ణుడు: పెద్ద భక్తుళ్ళా రోజూ గంట కొడుతున్నావ్..

ఫుల్ తాగేసి..

ఉదయ్: ఏం చేస్తామమ్మా...love కోసం అన్నీ
చెయ్యాలి...

శ్రీ: మీరు great lover...
శీఘ్రమేవ love ప్రాప్తిరస్తు..

ఉదయ్: రేయ్...శ్రీకి యింకో ముక్క పెట్టరా...
బంగారం....

అని శ్రీ బుగ్గ గిల్లాడు

శ్రీ యింకో beer open చేసి ఉదయ్‌కిచ్చింది..
కృష్ణుడు శ్రీకి చికెన్ ముక్కలు యిచ్చాడు..

తాగుతూ శ్రీతో..

ఉదయ్: అవునూ...మీ అక్క ఎప్పుడూ specs
పెట్టుకుంటుంది..sight కోసమా...?

శ్రీ safety కోసం..దుమ్మూ అదీ కళ్ళల్లో
పడకుండా..

ఉదయ్: మీ అక్కని specs లేకుండా..loose hairతో
చూడాలని వుంది...jingoes!!

అంటూ beer గడగడ తాగేశాడు..
చిన్న time lapseలో పది ఖాళీ bottles
కింద వున్నాయి..

ఉదయ్‌కి kick ఎక్కింది...
anchorని చూస్తూ...

ఉదయ్: ఇదెంత పనిరా.. easyగా మోసేస్తా..

అని వెళ్ళి..
anchor ఎత్తడానికి try చేసి..
కిందపడ్డాడు..

ఉదయ్ impossibleరా...

-cut to-

Sc. 35 Heroine House Ext-Int/Day

తెలుగు మాస్టారు వచ్చాడు..

మాస్టారు: సంధ్యా...సంధ్యా...

ఉదయ్: ఏంటి...జమ్మిచెట్టు కావాలా?

మాస్టారు: నాకు పెళ్ళి అయ్యి చాలా కాలమయ్యింది

ఉదయ్: good

మాస్టారు: గుడ్డేంటి...కోడివా...
మంచిది అను...లేదా చీరేస్తా

ఉదయ్: నాకు చీరలెందుకు సార్..

మాస్టారు: ఏంటి...నా మీదే ద్వంద్వార్థ పద ప్రయోగ అపహాస్య ధోరణి ప్రదర్శిస్తున్నావా

ఉదయ్: what?

మాస్టారు రియాక్షన్..

పరిగెత్తుకుని వచ్చి..

సంధ్య: మాస్టారు...ఇతగాడికి తెలుగు భాషా జ్ఞానం శూన్యం

మాస్టారు: అదా సంగతి

సంధ్య: మీరొచ్చిన పని...?

మాస్టారు: తెలుగు భాషా దినోత్సవం మరో వారంలో వుంది..పచ్చదనంలో తెలుగుదనం...పైగా నీకు ఆదాయం

సంధ్య: అర్థమైంది...ఆ ఆవరణ పూలమొక్కలతో నింపాలి

మాస్టారు: ఓ వెయ్యి మొక్కలన్నా పెట్టు...నీకు పదివేలు, రవాణా ఖర్చు ఏర్పాటు చేస్తా

సంధ్య: పదివేలా...!

మాస్టారు: ఇదిగో ఐదువేలు...కుండీలు తయారు కాగానే కబురు చెయ్యి..బండి పంపిస్తా

అని డబ్బిచ్చి బయల్దేరుతుంటే..

సంధ్య: మాస్టారూ...వీలు చిక్కితే మీరు రోజుకో గంట వచ్చి మా పిల్లలకి తెలుగు పాఠాలు..

పిల్లల రియాక్షన్స్

మాస్టారు: ఊదేయనూ...

అని ఉదయ్‌తో..

వస్తానోయ్ డింగరి

అని వెళ్ళిపోయాడు...

ఉదయ్: డింగరీ...!!

నవ్వుతూ...

సంధ్య: అది సరదాగా వాడే పదం...
అయినా మీ తెలుగేంటి....పక్క రాష్ట్రం వాళ్ళు మాట్లాడినట్టుంది

ఉదయ్: come on...
telugu is my mother tongue...
I know telugu very well...

సంధ్య: అయితే ఒక్క నిమిషం తెలుగులో మాట్లాడండి..
కేవలం తెలుగులో...
భాగ్యా...నువ్వు చూడు...
మూడు అవకాశాలివ్వు...

అని లోపలికెళ్ళిపోయింది
సంధ్యలాగా నిలబడి...

భాగ్య: ఊ...మొదలెట్టండి

ఉదయ్: ok...

భాగ్య: ఒక అవకాశం అయిపోయింది

ఉదయ్: అప్పుడేనా...నేనింకా start చేయలేదు..

భాగ్య: రెండోది కూడా అయిపోయింది

ఉదయ్: సరే..సరే...

అని pushups చేస్తూ...
శ్రీశాంత్ లాగా చేతులతో stay cool
అంటూ తనకి తనే చెప్పుకుంటూ...
చెప్పాల్సిన డైలాగ్ mindలో form
చేసుకుంటూ...confidence రాగానే...
thumbs up చేస్తూ భాగ్యకి తను ready
అని సైగ చేసి...
డైలాగ్ చెప్పబోతున్న buildup యిచ్చాడు...
పిల్లలు అతను ఏం చెప్తాడా అని
చూస్తున్నారు...
చెప్పమన్నట్టు భాగ్య సైగ చేయగానే...

ఉదయ్: actually...

పిల్లలంతా గొల్లున నవ్వారు...

భాగ్య: ఓడిపోయారు...ఓడిపోయారు...
అక్కా.. శూన్యం..శూన్యం..

అని భాగ్య వెళ్ళిపోయింది...
ఉదయ్ రియాక్షన్...
విజ్జి confuse అయ్యి భాగ్యని ఫాలో
అయింది...
కిచెన్‌లో కూరలు కట్ చేస్తున్న సంధ్య
నవ్వుకుంది...

ఉదయ్ ఫోన్ డయల్ చేసి...

ఉదయ్: రేయ్...urgentగా మంచి తెలుగు
dialogues వున్న dvd's తీసుకురా...

అని శ్రీ దగ్గరికొచ్చి..

చూస్తూవుండు...త్వరలో నేను మాట్లాడే తెలుగు
విని సంధ్య కళ్ళు తిరిగి పడిపోతుంది..

లోపల...

కూరలు కోస్తున్న సంధ్య పొరపాటున
వేలు కోసుకుని...రక్తం చూసి గట్టిగా అరచి
కళ్ళు తిరిగి కింద పడిపోయింది...

-cut to-

## Sc. 36 Apollo Hospital Int/Day

సంధ్య కళ్ళు తెరిచింది...
పిల్లలు ఎదురుగావున్నారు

| | | |
|---|---|---|
| చిన్న smileతో... | ఉదయ్: | you are out of danger |
| | సంధ్య: | నా roomలోకి ఎందుకొచ్చావ్? |
| | విజ్జి: | అక్కా మనమే hospitalలో వున్నాం |
| లేచి చూసింది...<br>నర్స్ injection రెడీ చేస్తోంది.. | | |
| | సంధ్య: | హాస్పటలా...యిక్కడికెందుకు తీసుకొచ్చారు? |
| | ఉదయ్: | వేలు.. |
| Bandageతో వున్న వేలు చూసి... | సంధ్య: | వేలు తెగితే...పసుపు పెడితే సరిపోతుంది..<br>ఈ వేలుకి వేలకి వేలు లాగి...యింకో వంద<br>రోగాలు అంటగడతారు...యిలాంటి hospitals<br>అంటే నాకు allergy.. |
| అని బెడ్ దిగి బయల్దేరుతూ... | | |
| | | యిప్పుడు బిల్లెవరు కడతారు... |
| | ఉదయ్: | నేను కట్టేస్తానండీ... |
| | సంధ్య: | మిమ్మల్ని అడిగానా...<br>నాకెవరి హెల్ప్ అవసరం లేదు... |

అని అక్కడినుంచి move అయింది...

పిల్లలు ఫాలో అయ్యారు...
Injection తో నర్స్ ఫాలో అయింది...

సంధ్య reception దగ్గరికొచ్చి...

| | | |
|---|---|---|
| | సంధ్య: | room number 103...bill.... |

Receptionist bill యిచ్చింది...
సంధ్య amount pay చేసి వెళ్తుంటే...

| | | |
|---|---|---|
| సంధ్యతో.. | నర్స్: | madam...injection... |
| ఉదయ్‌ని చూపిస్తూ.. | సంధ్య: | ఆయనకేయండి.. |

-cut to-

## Sc. 37, 37A Hero's Room/Guest House Int/Night

టివీలో దానవీరశూరకర్ణ సినిమాలో
దుర్యోధనుడి డైలాగ్ మీద ఓపెన్ చేస్తే...

ఉదయ్‌కి ఏమీ అర్ధంకాక ఫోన్ చేసి...

ఉదయ్: రేయ్ fatso...తెలుగు నేర్చుకోవడానికి
dvd అడిగితే ఇదేదో foreign language
cinema తెచ్చావేంట్రా...
కనీసం subtitles కూడా లేవు

WII VIDEO GAME
ఆడుతూ...

కృష్ణుడు: రేయ్...అన్నగారు మాట్లాడిన తెలుగురా..
అదే నేర్చుకో..

ఫోన్ కట్ చేసి చూస్తే...
ముగ్గురు పిల్లలు డల్‌గా కనిపించారు...

ఉదయ్: ఏంటిలా dullగా వున్నారు?

విజ్జి: అనవసరంగా అక్కకి పదివేలు loss..

ఉదయ్: hospitalలో బిల్లు అంతేశారా...!!

భాగ్య: అది కాదు...అక్క తెలుగు మాస్టారికి మొక్కలు
యిచ్చే పని ఒప్పుకుంది...యిప్పుడేమో
జ్వరంతో పడుకుంది

ఉదయ్: అహో...అంత good news యింత dullగా చెప్తారా...

అని టివీ వైపు తిరిగి...

అన్నగారూ...చిన్నపనొచ్చింది...మిమ్మల్ని యిందులో record చేసుకుంటా...
two in one...

అని దానవీరశూరకర్ణ డైలాగ్
ipodలో record చేసుకున్నాడు

-cut to-

Sc. 38 Heroine House & Street Ext/Night

Jump cutలో...
ఉదయ్ కుండీలు వరసగా పెట్టాడు...
పూల మొక్కలు ఒక పక్కన పెట్టాడు...
పిల్లలు చూస్తున్నారు...

Jump cutలో...
పారతో మట్టి కుప్పగా తోస్తూ..

ఉదయ్: ఇది క్షాత్ర పరీక్షే కానీ క్షత్రియ పరీక్ష కాదే...
కాదూ కాకూడదు...

పిల్లల రియాక్షన్స్...

Jump cutలో...
పిల్లలు ఉదయ్‌కి help చేస్తున్నారు...
విజ్జీతో...

ఉదయ్: మట్టికుండలో పుట్టితివి కదయ్యా..

విజ్జి: లేదు లేదు..నేను private hospitalలో
పుట్టాను

Jump cutలో...
కుండీల్లో మొక్కలు పెడుతూ...

శ్రీతో...

ఉదయ్: నీ తండ్రి భరద్వాజుని జననమెట్టిది...

శ్రీ: మా నాన్న పేరు భరద్వాజా...అమ్మ ప్రసాద్
అని చెప్పింది..!

ఉదయ్ మొక్కలు రెడీ చేస్తుంటే...
compound wall దగ్గరినుంచి
కృష్ణుడు రమ్మని సైగ చేశాడు...
ఉదయ్ ear phones తీసి
compound wall దగ్గరికొచ్చాడు...
కృష్ణుడు ఒక సైడ్ చూపించాడు...
బయట lamp post కింద ఒక మగాయన,
ఒక లేడీ వున్నారు...

కృష్ణుడు: మీ అమ్మా నాన్న...ఓకే నా...?

ఉదయ్: రేయ్...doordarshan ఆర్టిస్టుల్లా వున్నార్రా వాళ్ళు

కృష్ణుడు: కాదు కాదు...మా watchman, ఆడి భార్య

ఉదయ్: నీయబ్బా...నా skin tone match అయ్యేలా కొంచెం educated వాళ్ళని తీసుకురా..

అని ఉదయ్ ear phones పెట్టుకుని
తిరిగితే విజ్జి వుంది..
కృష్ణుడిని చూసి..

విజ్జి: ఎవరు?

కృష్ణుడిని చూపిస్తూ... ఉదయ్: మామా గాంధార సార్వభౌమా....

విజ్జి రియాక్షన్...

-cut to-

Sc. 39 Heroine House Ext/Mor

మెయిన్ డోర్ దగ్గర...

తెలుగు మాస్టారు నుండి ఓపెన్ చేస్తే...

| | | |
|---|---|---|
| సంధ్య వచ్చి... | సంధ్య: | క్షమించండి మాస్టారు...పని అవ్వలేదు |
| | మాస్టారు: | చతుర్లా...సంధ్యకి కూడా హాస్యమాడటం వచ్చిందే...యిదిగో నీ పూర్తి పైకము.. వాహనములో మొక్కలు పెట్టారు..వస్తా |

అని డబ్బులు యిచ్చి వెళ్ళిపోయాడు..
సంధ్య రియాక్షన్...

| | | |
|---|---|---|
| సంధ్యతో... | శ్రీ: | ఉదయ్ అన్ని మొక్కలు ready చేశాడు |
| | భాగ్య: | మేముకూడా help చేశాం.. |
| | విజ్జి: | మనం పడుకున్నా కూడా అతను night అంతా చేశాడు |

సంధ్య రియాక్షన్...

-cut to-

Sc. 39A Heroine House Int/Mor

సంధ్య పేరెంట్స్ ఫోటో...
తాతయ్య, నానమ్మ ఫోటోలు చూపించాం...
ఫోటోల కింద అస్థికల కలశం...
దాని పక్కనే ఒక హుండీ వున్నాయి...
సంధ్య ఫోటోల దగ్గరికొచ్చి..
హుండీలో వంద రూపాయలు వేసింది...

పిల్లలతో.. సంధ్య: ఉదయ్ ఏడి?

-cut to-

Sc. 39B, 39C | Terrace, Heroine House, Street | Ext/Mor

ఫోన్‌లో..

ఉదయ్: moron...idiot...

బయట ఫోన్లో..

కృష్ణుడు: నువ్వేకదరా నీ skin toneకి match అయ్యే parentsని తెమ్మన్నావ్..

ఉదయ్: అలా అని వీళ్ళని తెస్తావా..

రివీల్ చేస్తే కృష్ణుడి పక్కన
foreigners వున్నారు

ఉదయ్: fatso...

ఓ.బి.సంధ్య: ఓయ్...!

అని వినిపించింది...

ఉదయ్ రియాక్టయ్యి ఫోన్ కట్ చేశాడు...

ఉదయ్ కిందికొచ్చాడు...

సంధ్యని చూసి..

ఉదయ్: thanks చెప్పు..thanks చెప్పు..

అనుకుంటూ వచ్చాడు...

ఉదయ్‌ని చూసి

సంధ్య: table మీద tiffin పెట్టాను...

ఉదయ్: thanks...

-cut to-

Sc. 40 Sunil House Ext/Day

సప్తగిరి సైకిల్‌లో fastగా వచ్చి తలుపుకొడుతూ..

సప్తగిరి: గురూజీ...గురూజీ....

లోపలినుంచి ఛత్రపతి ringtone
వినిపించింది..
అభిషేక్ చేతిలో ఫోన్‌తో తలుపు తీశాడు..

ఫోన్ ఆన్సర్ చేసి.. అభిషేక్: నేను తర్వాత మాట్లాడతా..

అని ఫోన్ కట్ చేసి..

సప్తగిరితో... ఏంట్రా?

సప్తగిరి: నావల్ల కాదు గురూజీ...
insurance policyలు అమ్మటం నావల్ల కాదు

అభిషేక్: prepare అవ్వటం లేదా?

సప్తగిరి: ఏం preparation గురూజీ..
వాళ్ళు తిడుతుంటే
నవ్వుతున్నానని కొడుతున్నారు గురూజీ

అభిషేక్: కొట్టడం ప్రాబ్లమా...
దాన్ని enjoy చేయటం నేర్చుకోరా..
preparationరా...

సప్తగిరి: అంటే...కొట్టిస్తారా

అభిషేక్: variety చేస్తా...పదా...

-cut to-

## Sc. 41 Vyayamsala Int/Day

వ్యాయామశాలలో ఓపెన్ చేస్తే..
వస్తాదులు గోచీలు పెట్టుకుని వున్నారు..
వాళ్లతో పాటు అభిషేక్, సప్తగిరి కూడా
గోచీలు పెట్టుకుని వున్నారు...
సప్తగిరి ఇబ్బందిగా చేతులు కింద అడ్డం
పెట్టుకుని నిలబడ్డాడు...

| | | |
|---|---|---|
| వస్తాదుతో.. | అభిషేక్: | సార్...మీరు పట్టేది కుస్తీయే కదా |
| సీరియస్‌గా.. | ఒకడు: | లేకపోతే... |
| నవ్వుతూ సప్తగిరితో... | అభిషేక్: | చెప్పానా..కుస్తీయేరా..నీ యదవ డౌట్లూ నువ్వూను.. |
| వస్తాదుతో.. | | సార్...ఇవి నిజం కండలేగా.. |
| సీరియస్‌గా... | వస్తాదు: | లేకపోతే... |
| సప్తగిరితో... | అభిషేక్: | చెప్పానా..యదవ డౌట్లూ నువ్వూను. |
| వాళ్ళు కుస్తీ పడుతుంటే.. | | సార్...మీరు acting చేయటం లేదుకదా |
| కోపంగా... | వస్తాదు: | ఏంట్రా..నీ యదవ డౌట్లూ |
| సప్తగిరిని చూపిస్తూ.. | అభిషేక్: | ఇవి నా doubts కాదు సార్...వీడివి |
| సప్తగిరితో... | వస్తాదు: | పొట్టి సోడాబుడ్డి నా కొడకా రారా... |

అభిషేక్‌ని చూసి భయంతో..

**సప్తగిరి:** సర్...

**అభిషేక్:** ఎల్లరా...పిలుస్తున్నారు...

అని సప్తగిరిని తోశాడు

**వస్తాదు:** దా....దా...దా...

అంటూ వస్తాదులు సప్తగిరి దగ్గరికెళ్తే..
సప్తగిరి తప్పించుకుంటున్నాడు..

**అభిషేక్:** ఇప్పుడు అర్థమైంది సార్...వాడి doubts
అన్నీ కరెక్టే...మీరు భయపెడుతున్నారుగానీ
ఏం కొట్టటంలేదు

వాళ్ళు కోపం వచ్చి సప్తగిరిని పట్టుకుని
కుమ్మేశారు...

సప్తగిరి గ్రౌండ్ లెవల్‌కి లోపల ఫ్లాట్‌గా
కూరుకుపోయాడు..

సప్తగిరితో...

**అభిషేక్:** ఇంతకన్నా దెబ్బలు ఎవరూ కొట్టరు..
వెళ్ళి policyలు అమ్మేయ్...కుమ్మేయ్...

సప్తగిరి దీనంగా చూశాడు..

-cut to-

Sc. 42 Heroine House Int/Day

Halfwayలో open చేస్తే..
శ్రీ కింద పడుకుని బెట్టు చేస్తూ గట్టిగా అరుస్తూ
పెద్దగా ఏడుస్తోంది...

సంధ్య: వద్దని ఒకసారి చెప్పేశాగా...no holi...

వెళ్తూ వెళ్తూ.. అన్నీ పిచ్చివేషాలు..

ఏడుస్తున్న శ్రీ దగ్గరికొచ్చి... ఉదయ్: అరెరె...ఏమైంది ఏడుస్తున్నావ్...

అని ఎత్తుకుని.. holi ఆడాలని వుంది..అక్క వద్దంది అంతేనా

శ్రీ ఏడుపు ఎక్కువ చేసింది..

ఉదయ్: ఏడవకు...
సంధ్యక్క మీ మంచి కోరుతుంది..
రంగుల్లో chemicals వుంటాయమ్మా..
అవి మీ skinకి చాలా danger..
అందుకే holi వద్దు..

సంధ్య రియాక్షన్...

శ్రీ చెవిలో... ఉదయ్: రేపు మనం holi ఆడుతున్నాం

అని కన్ను కొట్టాడు..
శ్రీ రియాక్షన్...ఏడుపు తగ్గించింది

బయటికి గట్టిగా... ఉదయ్: రంగులకయ్యే డబ్బుని దాచుకుంటే మన దగ్గర
bank నిండా డబ్బులుంటాయి..
future happyగా వుంటుంది..

సంధ్య రియాక్షన్..

| | | |
|---|---|---|
| శ్రీ చెవిలో... | ఉదయ్: | రేపు సంధ్యకి exam...యింట్లో వుండదు.. కాలనీవాళ్ళందర్నీ పిలిచి కుమ్మేద్దాం |

శ్రీ ఏడుపాపేసి కళ్ళు తుడుచుకుంది..
ఏడుపాపినందుకు సంధ్య reliefగా
ఫీలైంది...

| | | |
|---|---|---|
| శ్రీని చూస్తూ... | ఉదయ్: | అర్థమైందా... |

శ్రీ తలూపింది...

| | | |
|---|---|---|
| | భాగ్య/విజ్జి: | మాక్కూడా అర్థమైంది.. |
| పిల్లలతో... | సంధ్య: | ఏం అర్థమైంది? |
| manage చేస్తూ... | ఉదయ్: | holi ఆడితే మరకలు మిగులుతాయి.. ఆడకపోతే డబ్బులు మిగులుతాయి.. |

సంధ్య చిన్న smile రియాక్షన్...

-cut to-

Sc. 43 Heroine House/Street Ext/Day

సంధ్య కాలేజ్‌కి వెళ్తోంది...
Wide చేస్తే ఉదయ్, పిల్లలు సంధ్యని ఒక
పక్క నుంచి తొంగి చూస్తున్నారు...
ఉదయ్ cap వేసుకునివున్నాడు...
ఆమె వెళ్ళిపోగానే happy reactionతో

ఉదయ్/పిల్లలు: happy holi...happy holi...

అంటూ ఒకరికొకరు బుగ్గలకు రంగులు
పూసుకున్నారు..
Dissolve చేస్తే..

పెద్ద హోలీ celebration...
కాలనీవాళ్ళంతా హడావుడిగా హోలీని
enjoy చేస్తున్నారు..
Drums setup వుంది...Music వాయిస్తున్నారు...
భంగ్ setup కూడా వుంది...
కట్స్‌లో...కృష్ణుడు juniorsని తెచ్చాడు..
వాళ్ళని చూసి ఉదయ్ చెప్పుతీశాడు...

ఉదయ్: కొడతా...

అంటూ తరిమాడు...
కృష్ణుడు పారిపోయాడు...

శ్రీ ఉదయ్ cap తీసి అతని తల మీద రంగు
చల్లింది..

ఉదయ్: తల మీద రంగు పోయొద్దన్నానా...

అంటూ వెంటపడ్డాడు..
శ్రీ వీధిలోకి పరిగెత్తింది...
ఉదయ్ ఛేజ్ చేశాడు...
పరిగెడుతున్న శ్రీ ఒకరిని గుద్దుకుని టక్కున
ఆగి షాక్‌తో చూసింది..
ఉదయ్ కూడా టక్కున ఆగాడు..
ఎదురుగా సంధ్య వుంది...
ఉదయ్‌ని కోపంగా చూసింది..
శ్రీని చెంప మీద కొట్టింది...
ఉదయ్ రియాక్షన్..
అందరి రియాక్షన్స్..
Drums ఆపేశారు...
Complete silence...
సంధ్య పిల్లల్ని తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది..

| | | |
|---|---|---|
| ఉదయ్‌తో... | నైబర్ 1: | చెప్పాంగదా బాబు...ఆ అమ్మాయి మారదు... |
| మిగతా వాళ్ళతో.. | | పదండ్రా.. |

ఉదయ్ రియాక్టయ్యి లోపలికొచ్చాడు...
కాంపౌండ్ లోపల సంధ్య పిల్లల మీద
నీళ్ళు పోసి క్లీన్ చేస్తోంది...

| | | |
|---|---|---|
| | ఉదయ్ | సంధ్యగారు... |
| వినకుండా, పిల్లలతో... | సంధ్య | పిల్లలు కదా అని ముద్దు చేస్తే నెత్తికెక్కుతున్నారు...కొత్త కొత్త అలవాట్లు నేర్చుకుంటున్నారు... |

అంటూ పిల్లలని తీసుకుని లోపలికెళ్ళింది...

| | | |
|---|---|---|
| | ఉదయ్ | సంధ్యగారు...నేను చెప్పేది.. |

అని ఫాలో అయ్యాడు...
పిల్లలు లోపలికెళ్ళిపోయారు...
సంధ్య డోర్ దగ్గరుంది...

| | | |
|---|---|---|
| | ఉదయ్ | సంధ్యగారు... |
| కోపంగా... | సంధ్య | ఏంటి... |
| కొంచెం కంగారుపడి... | ఉదయ్ | అది...నిజం చెప్పాలంటే... |
| | సంధ్య | ఏం చెప్తారు...తప్పు వాళ్ళది కాదు..<br>మీది అని చెప్తారు అంతేగా.. |
| | ఉదయ్ | అరే...నా మైండ్‌లో వున్నది కరెక్ట్‌గా<br>తెలుసుకున్నారు.. |
| హార్ష్‌గా.. | సంధ్య: | ఇప్పుడు నా మైండ్‌లో వున్నది<br>నువ్వు తెలుసుకో... |

అని కోపంగా ఒక లుక్కిచ్చి..
లోపలికెళ్ళి గట్టిగా తలుపేసింది..

ఉదయ్ రియాక్షన్...

-cut to-

| Sc. 44 | Heroine House | Ext/Night |
|---|---|---|

బాగా తాగొచ్చిన ఉదయ్ మీద ఓపెన్ చేస్తే..

| | | |
|---|---|---|
| పెద్దగా అరుస్తూ.. | ఉదయ్: | ఏయ్ సంధ్యా...<br>ఏయ్..రావే...బైటికి రా...<br>come out.. |
| Light వెలిగింది...<br>పిల్లలు బయటికొచ్చారు...<br>వాళ్లని చూసి.. | | ఏయ్...రమ్మను మీ అక్కని బయటికి...<br>పడుకుందా..దాక్కుందా.. |
| | శ్రీ: | నిన్ను వెతుకుతూ బైటికెళ్ళింది |
| Normal అయ్యి... | ఉదయ్: | అవునా... |
| అని కూర్చుంటూ.. | | అబ్బా..acting అంతా waste అయిపోయిందే..<br>రానీ...తన చేత నీకు sorry చెప్పించేవరకు<br>నేను లోపలికి రాను |

అని అక్కడే వున్నాడు..
కాస్సేపటికి TVS 50 మీద సంధ్య
వచ్చింది..
ఉదయ్ పిల్లలతో 'యిప్పుడు చూడండి sorry
చెప్తుంది' అన్నట్టు రియాక్షన్ యిచ్చాడు

| | | |
|---|---|---|
| బండి stand వేసి... | సంధ్య: | మతిస్థిమితం లేదా మీకు..ఆ..<br>ఎక్కడికెళ్ళిపోయారు..cell ఆపేస్తారా..ఆటలా.. |
| తిట్లకి షాకయ్యి.. | ఉదయ్: | sorry... |

సంధ్య: మిమ్మల్ని వెతుకుతూ పిచ్చిదానిలా తిరిగాను

ఉదయ్: sorry..

సంధ్య: ఏ..ఒక మాట అనకూడదా..

ఉదయ్: sorry...

సంధ్య: దాన్ని కొట్టడం తప్పే..అయితే మీరు వెళ్ళిపోతారా..

ఉదయ్: sorry...

సంధ్య: లోపలికి పదండి

అని వెళ్ళిపోయింది..
ఉదయ్ లేచాడు..

శ్రీ: sorry చెప్తే గానీ రానన్నావ్...

ఉదయ్: చెప్పా కదా...

-cut to-

Sc. 45 Beach Ext/Morn

Beach దగ్గర cement path మీద
ఉదయ్, పిల్లలు సైకిల్స్ మీద వచ్చారు...
కట్ చేస్తే..

సైకిల్స్ ఆగివున్నాయి...
పిల్లలు నిలబడి చూస్తున్నారు...
ఉదయ్ అటు యిటు నడుస్తున్నాడు...

| | | |
|---|---|---|
| | భాగ్య | ఉదయ్...నువ్వు time waste చేస్తున్నావు.. |
| ఆగి... | ఉదయ్ | అయితే పద వెళ్దాం.... |
| | విజ్జి | అబ్బా..యిప్పుడు కాదు..<br>అక్క విషయంలో... |
| | ఉదయ్ | అక్క విషయం ఏంటి? |
| | భాగ్య | over action వద్దు.. మాకంతా తెలుసు..<br>experienceతో చెప్తున్నా..<br>యిలాంటి అమ్మాయిలు<br>directగా i love you చెప్తేనే పడతారు.. |

ఉదయ్ రియాక్షన్...

-cut to-

Sc. 46 Heroine House Int/Day

Montage 1..

సంధ్య యింట్లో TV చూస్తోంది...
ఉదయ్ కూడా వున్నాడు...
పిల్లలు ఒక పక్క నుంచి ఆసక్తిగా చూస్తున్నారు...
TVలో మ్యూజిక్ ఛానల్‌లో programme
వస్తోంది...యాంకర్ మాట్లాడుతోంది...
కింద మెసేజస్ వస్తున్నాయి...

మెసేజస్ చూసి... సంధ్య: ఈ మెసేజ్‌లు భలే గమ్మత్తుగా పంపిస్తారు..

అనుకుంది...
ఉదయ్‌కి idea వచ్చి..
వెంటనే తన cell నుంచి
I LOVE U SANDHYA అని sms
పంపించాడు...

TVలో ఉదయ్ మెసేజ్ scrolling మొదలైంది...
ఉదయ్ సంధ్య చూడాలని అనుకుంటున్నాడు...
టి.వి.లో పాట మొదలైంది...

సంధ్య అబ్బా...బోరింగ్ సాంగ్...

అని channel మార్చింది...
ఉదయ్ రియాక్షన్...
పిల్లల రియాక్షన్

-cut to-

Sc. 46A Terrace, Heroine House Ext/Day

Montage 2

సంధ్య terrace మీద బట్టలారేస్తోంది...
దండెం మీద ఒక్కొక్కటి వేసి spread చేస్తూ
వెళ్తోంది...
రివీల్ చేస్తే...ఒక్కొక్క దాని మీద
I LOVE U అని రాసుంది...
సంధ్య చాలా busyగా యిదేదీ చూడకుండా...
బట్టలారేసి bucket తీసుకుని వెళ్తుంటే...
దండెం వెనకాల ఉదయ్ ఎంటరయ్యాడు...
వెళ్ళిపోతున్న సంధ్య బట్టల వైపు చూడాలని
ఉదయ్ claps కొట్టి స్టయిల్‌గా దండెం
మీద చేతులు పెట్టి నిలబడ్డాడు..
సంధ్య తిరిగింది...
సరిగ్గా అదే టైంకి దండెం collapse అయింది..
ఉదయ్ రియాక్టయ్యి సంధ్యని చూశాడు...
సంధ్య రియాక్షన్...
ఉదయ్ గబగబా బట్టలు తీసి bucketలో వేశాడు...

-cut to-

Sc. 46B Heroine House I-E/Eve

Montage 3

ఉదయ్‌తో...

భాగ్య telepathy use చెయ్యి..

ఉదయ్ అంటే...

భాగ్య నువ్వేం చెప్పాలనుకుంటాన్నావో అది మనసులో అనుకుని సంధ్యక్క దగ్గరికెళ్ళి vibes పంపించావంటే..నువ్వు చెప్పాలనుకున్నది సంధ్యక్క చెప్పేస్తుంది...

Flash forwardలో...ఉదయ్ మనసులో అనుకుని.. సంధ్య దగ్గరికెళ్ళి vibes పంపించాడు...
సంధ్య ఉదయ్ వైపు తిరిగి చూసింది...
ఉదయ్ రియాక్షన్...
పిల్లలు కూడా excite అయ్యారు...

సంధ్య ఉదయ్...మీతో మాట్లాడాలి...

ఉదయ్ రియాక్షన్...
పిల్లల రియాక్షన్...

ఉదయ్ నేను కూడా

సంధ్య అంటే మీకెలా చెప్పాలో తెలీటం లేదు...

ఉదయ్ ok...పర్లేదు...ఎలాగన్నా చెప్పండి

| | | |
|---|---|---|
| | సంధ్య | తప్పుగా అనుకోరుగా... |
| | | three days నుంచి చెప్పాలనుకుంటున్నాను.. |
| | | చాలా సార్లు try చేశాను గానీ |
| | | మొహమాటపడ్డాను |
| | ఉదయ్ | it's really fine... |
| | | చెప్పండి |
| | సంధ్య | first week వచ్చింది... |
| | | మీరింకా rent pay చెయ్యలేదు |
| ఉదయ్ షాక్... | | |
| పిల్లల రియాక్షన్ | | |
| | | యిచ్చేయండి |
| అని సంధ్య వెళ్ళిపోయింది.. | | |
| ఉదయ్‌కి ఫోన్ వచ్చింది..answer చేశాడు | | |
| కొంత మంది juniorsతో వున్నాడు | | |
| కృష్ణుడు | కృష్ణుడు | రేయ్..full family తెచ్చాను... |
| | | బయటికొచ్చి చూడు.. |
| Frustrationతో | ఉదయ్ | అసలే నేను i love you చెప్పలేకపోతున్నా.. |
| | | మధ్యలో నీ torture ఏంట్రా.. |
| | | guaranteeగా వాళ్లు బావుండరు... |
| | | వెళ్ళి మంచోళ్ళని తీసుకురా... |

-cut to-

Sc. 47 Shooting Spot Ext/Day

Shooting spotలో ఓపెన్ చేస్తే..
కృష్ణుడు జూనియర్స్ batchతో enter అయ్యాడు..

| | | |
|---|---|---|
| వాళ్ళని చూసి.. | మేనేజర్ | వీళ్ళు కూడా రిజెక్టడా..<br>ఈసారి ఏ వంక పెట్టాడు? |
| | కృష్ణుడు | అసలు చూళ్ళేదు |
| | మేనేజర్ | చాలా సంతోషం..<br>యింతకన్నా నేనేం చేయలేను నన్నొదిలేయ్.. |
| | కృష్ణుడు | అది కాదండి.. |
| | మేనేజర్ | చూడు..నువ్వు అతని సొంత ఫామిలీని<br>తీసుకెళ్ళినా ఏదో వంక పెడతాడు.. |

కృష్ణుడు రియాక్షన్

-cut to-

Sc. 48, ('A to 'G) Heroine House I-E/Day

ఉదయ్ సంధ్యకి i love you చెప్పడానికి
practice చేస్తూ కిందికి దిగాడు
Kitchenలో వంట చేస్తున్న సంధ్య దగ్గరికొచ్చాడు

ఉదయ్: సంధ్యా...

అని చెప్పబోతుంటే..

ఉదయ్‌ని చూసి.. సంధ్య: నాకు గుర్తుంది..యివాళ sunday..
మీ family వస్తోంది..
అందుకే ఈ special వంట...

ఉదయ్ రియాక్షన్...

వెంటనే బయటికొచ్చి కృష్ణుడికి ఫోన్ చేశాడు..
కానీ అతను దొరకలేదు...
ఉదయ్ tension పడ్డాడు

ఓ.బి. సంధ్య: కారం కొంచెం ఎక్కువేస్తున్నా..మీ వాళ్ళకి
పర్లేదు కదా...

ఉదయ్: ఆ...పర్లేదు..పర్లేదు...

అని tension పడుతూ..
కృష్ణుడికి ఫోన్ చేసి దొరక్కపోవడంతో...
ఆశ వదులుకుని కింద కూర్చుండిపోయాడు..

పెద్ద Volvo bus వచ్చి యింటి ముందు
ఆగింది..
Busలోంచి దిగుతున్న జనాన్ని చూసి...

ఉదయ్: అమ్మ...బండోడు బతికించాడ్రా బాబు...

అని bus దగ్గరికి పరిగెత్తాడు

ఉదయ్: మీలో మా నాన్న ఎవరు?...

అని ఒకతన్ని చూసి...

నువ్వా...good.. నానమ్మ ఎవరు?

అని ఒక old ladyని చూసి...

getup బాగానే వుంది...

మా అమ్మ...

అని ఒకావిడని చూసి... fine...

ఒకతను ఉదయ్ దగ్గరికొచ్చాడు...

అతనితో.. ఉదయ్: నీకేం character యిచ్చాడు?

అతని రియాక్షన్

లోపలి వైపు చూస్తూ.. ఉదయ్: సంధ్యగారూ...సంధ్యగారూ...
మా family వచ్చేసిందండి

అని పెద్దగా అరిచాడు..

Bus దిగి…ఉదయ్‌తో..

పెళ్ళికొడుకు: ఏయ్…ఎవరు నువ్వు..?

ఉదయ్: నువ్వు నా brother characterరా?…

అని అందరితో…

చూడండి…over action వద్దు..
english moviesలాగా subtleగా చేయండి

సత్య bus దిగి..
ఉదయ్‌ని పక్కకి లాగి..

సత్య: ఏయ్ ఏం చేస్తున్నావ్…నేను చెప్పాగా ఒక కుర్రాడిని తీసుకొస్తానని…
అతను, వాళ్ళ family…

ఉదయ్ రియాక్షన్…

వాళ్ళతో సత్య: పదండి

అని అందరు లోపలికి move అయ్యారు

ఉదయ్ dull అయ్యాడు

Jump cuts….

పెళ్ళికొడుకు family hall లోకి వచ్చారు..

Roomలో ఉదయ్ dullగా వున్నాడు

హాల్లో అందరూ కూర్చున్నారు...

పిల్లలు ఉదయ్ దగ్గరికొచ్చారు...

సత్య పెళ్ళికొడుకు familyని సంధ్యకి
పరిచయం చేసింది..

గదిలో..
ఉదయ్, పిల్లలు dullగా వున్నారు

భాగ్య: కుర్రాడికి ideal husband qualities
అన్నీ వున్నాయి..height six three

Cutలో...

సంధ్య పెళ్ళికొడుక్కి గోడమీదున్న
పేరెంట్స్ ఫోటో చూపిస్తూ...

సంధ్య మా parents...

అంటూ కింద వున్న అద్దంలో చూస్తే...
ఇద్దరూ odd compositionలో వున్నారు...
సంధ్య రియాక్షన్

గదిలో..
ఉదయ్‌తో... భాగ్య: అస్సలు అబద్ధం మాట్లాడడంట..
చాలా frank...

Cutలో...
సంధ్య పెళ్ళికొడుక్కి టీ యిచ్చింది..

| | | |
|---|---|---|
| టీ తాగి... | పెళ్ళికొడుకు | టీ అస్సలు బాలేదండి...<br>మా అమ్మ చాలా బాగా పెడుతుంది |

సంధ్య రియాక్షన్

గదిలో..

| | | |
|---|---|---|
| ఉదయ్‌తో... | భాగ్య: | పెద్ద family... |

Cutలో...

వాళ్ళు కాజువల్‌గా మాట్లాడుతూ...

| | | |
|---|---|---|
| సంధ్యతో... | మదర్: | నాలుగు రోజులు నా దగ్గర<br>ట్రయినింగయితే అన్ని పన్లతో పాటు<br>టీ పెట్టడం కూడా వచ్చేస్తుందిలే |
| | లేడీ 1: | beach city మనకి పడదు...<br>skin allergy... |
| | జెంట్ 1: | బెంగుళూరులో సెటిలయ్యాక యిల్లు<br>అమ్మేయాల్సిందే... |

సంధ్య రియాక్షన్

Cutలో...
సెన్స్ ఆఫ్ హ్యూమర్...

Dissolves.....
పెళ్ళికొడుకు family భోజనం చేసి బయల్దేరారు..

| | | |
|---|---|---|
| పైకి చూస్తూ... | సత్య | బయల్దేరే టైమయింది..రండి.. |

పిల్లలతో పాటు ఉదయ్ కిందికొచ్చాడు dullగా

పెళ్ళికొడుకు family బస్సెక్కారు..

| | | |
|---|---|---|
| ఉదయ్‌తో... | సత్య: | రెండురోజుల్లో నిన్నిక్కడినుంచి తరిమేస్తుందనుకున్నా...యింకా వున్నావంటే గ్రేట్... |
| ఉదయ్‌తో... | పిల్లలు: | bye...all the best.. |
| సత్యతో.... | సంధ్య: | పిల్లలు పెద్దవాళ్ళయిపోయారు... next time నువ్వు తీసుకురావక్కర్లేదు... వాళ్ళే వచ్చేయగలరు |

సత్య, పిల్లలు బస్సెక్కారు..
Bus బయల్దేరింది

ఉదయ్, సంధ్య లోపలికొచ్చారు...

| | | |
|---|---|---|
| ఉదయ్‌తో.. | సంధ్య: | అవునూ..మీ family వస్తారన్నారు..ఏమైంది? |
| | ఉదయ్: | sorry అండి.. నాకు family లేదు మీరు ఎక్కడ యిల్లు ఖాళీ చేయిస్తారోనని అబద్ధం చెప్పాను.. |

| | | |
|---|---|---|
| ఒక్క క్షణం ఆలోచించి... | సంధ్య: | లేకపోవడమే మంచిది |

ఉదయ్ happy reaction...

Calling bell మోగింది

సంధ్య డోర్ తీస్తే..

కృష్ణుడు father getupలో
లోపలికి వచ్చి...

| | | |
|---|---|---|
| సంధ్యతో.. | కృష్ణుడు: | నమస్తే అమ్మా...నేను..ఉదయ్ fatherని... |
| | ఉదయ్: | రేయ్... |
| | కృష్ణుడు: | నువ్వు నోర్ముయ్..ఏదో వంక పెడతావ్.. |
| అని సంధ్యతో.. | | మొత్తం family వచ్చామమ్మా.. కాకపోతే మావాళ్ళందరూ వీడిలా కాకుండా లావుగా వుంటారు..ఒకేసారి వస్తే నువ్వు భయపడతావు.. అందుకే ఒకళ్ళ తర్వాత ఒకళ్ళం వస్తాం...మా ఆవిడని పంపిస్తా...bye |

అని out అయ్యాడు
సంధ్య ఉదయ్ వైపు చూసింది..
అతను తల పట్టుకున్నాడు

కృష్ణుడు మదర్ గెటప్‌లో వచ్చాడు..

| | | |
|---|---|---|
| అతన్ని చూసి... | ఉదయ్: | రేయ్... |

కృష్ణుడు: నువ్వు నోర్మూయ్..ఏదో వంక పెడతావ్..

అని సంధ్యతో..

సంధ్య అంటే నువ్వేనా...
మా ఆయన చెప్పాడు..

సంధ్య: ఇంకెవ్వరూ రాలేదా?

కృష్ణుడు: చెప్పాంగా ఒక్కొక్కళ్ళం వస్తామని..
next వీళ్ళ నానమ్మ...

అని out అయ్యాడు...

నానమ్మ గెటప్‌లో వచ్చి సంధ్యని
చూసి...
ఉదయ్‌తో...

కృష్ణుడు: ఒరేయ్ ఉదయ్...సంధ్య చాలా బాగుందిరా...
next వీళ్ళ తాతయ్య...

అని కంగారుగా వెళ్ళబోతూ..
చీర కాళ్ళకి అడ్డుపడి కిందపడ్డాడు...
కంగారు పడి సర్దుకుంటుంటే...

ఉదయ్: రేయ్...నాకు family లేదని చెప్పేశాన్రా

కృష్ణుడు tiredగా ఉదయ్ వైపు చూశాడు
సంధ్య పెద్దగా నవ్వేసింది

-cut to-

Sc. 49 Temple (Inside) Ext/Day

ఓపెన్ చేస్తే..ఒక చోట..

అభిషేక్‌తో..

సప్తగిరి: గురూజీ..

చేతిలో పాల చెంబుతో..

అభిషేక్: గుడిలో insurance ఎలా అనా?

సప్తగిరి: అవును గురూజీ

అభిషేక్: గుడికొచ్చేవాళ్ళు రెండు రకాలు..
ఒకటి భక్తితో వస్తారు..రెండు భయంతో వస్తారు
భయంతో వచ్చేవాళ్ళకి mainగా ప్రాణభయం
వుంటుంది..అదే మనం cash చేసుకోవాలి

సప్తగిరి: ఎవరు దేనికి వస్తారో ఎలా తెలుస్తుంది
గురూజీ?

గట్టిగా..

అభిషేక్: experience!!

అని పుట్టలో పాలు పోస్తున్న
సంధ్యని చూపిస్తూ...

ఆ పిల్లని చూడు..భయంతో వచ్చింది..
easyగా తెగ్గొడతా

సంధ్య దగ్గరికొచ్చి..

అభిషేక్: నమస్తే madam..
ఈ పుట్ట దగ్గరికి మీరు రోజూ వస్తారా?

సంధ్య: మీకెందుకు?

నవ్వి...

అభిషేక్: ఇందులో పాముంటుంది మీకు తెలుసా..
అది కాటేస్తే చాలా risk.. అందుకే మనం
life secure చేసుకోవాలి..
మేము ఎవరో అర్థమైందనుకుంటా

సంధ్య: అర్థమైంది...పాములు పట్టేవాళ్ళు

అభిషేక్ షాక్...

అభిషేక్: అయ్యో..we are insurance agents

అని card యిచ్చాడు

మీకు policy వుందా?

సంధ్య: వుంది

అభిషేక్: వుందా..ఏ policy?

సంధ్య: అడ్డమైన వాళ్ళతో మాట్లాడకూడదు
అనేది నా policy

అని వెళ్తుంటే

అభిషేక్: madam.. one minute

తిరిగి..

సంధ్య: అసలు insurance అంటే ఏంటి?

| | | |
|---|---|---|
| | అభిషేక్: | పోయాక వచ్చే డబ్బులు |
| | సంధ్య: | ఉండగా రానిది దండగ.. |
| | అభిషేక్: | మీ nomineeకి యిస్తారండి |
| | సంధ్య: | నా డబ్బులు మీరు తీసుకుని..<br>దాంతో లాభాలు చేసుకుని,<br>ఎంతో కొంత తిరిగిస్తారు..అంతేనా |
| | సప్తగిరి: | అంతే madam |
| రియాక్టవుతూ.. | అభిషేక్: | కాదండి |
| | సంధ్య: | అది సరే గానీ..మీకు insurance వుందా? |
| | సప్తగిరి: | ఇంకా లేదు |
| అభిషేక్ రియాక్షన్.. | | |
| | సంధ్య: | అంటే మీరు బతికేవుంటారా.. |
| | అభిషేక్: | ఆ..అది.. |
| | సంధ్య: | ముందు మీరు తీసుకోండి.. |
| సప్తగిరిని చూపిస్తూ.. | | ఇతనికివ్వండి |
| | అభిషేక్: | మరి మీరు? |

| | | |
|---|---|---|
| | సంధ్య: | నాకు nominees ఎవరూ లేరు..వద్దు |
| | అభిషేక్: | అది ముందు చెప్పొచ్చుగా |
| | సంధ్య: | అడగందే ఏదీ చెప్పను..<br>అది నా అసలైన policy |
| అని అవుటయ్యింది..<br>అభిషేక్ షాక్... | | |
| నవ్వుతూ అభిషేక్‌తో.. | సప్తగిరి | మీరు దీనికి ప్రిపేరవ్వలేదు కదా.. |
| | అభిషేక్ | నువ్వు ప్రిపేరవ్వు..? |
| | సప్తగిరి | దేనికి? |
| సప్తగిరి నెత్తి మీద పాలు పోస్తూ.. | అభిషేక్ | దీనికి.. |

-cut to-

Sc. 49A Temple (Outside) Ext/Day

గుడి బయట ఉదయ్ wait చేస్తున్నాడు..

ఫోన్‌లో శ్రీతో... ఉదయ్: నిజం శ్రీ.. one month నుంచి try
చేస్తూనే వున్నా...
యింట్లో అస్సలు కుదరట్లేదు...అందుకే..
సంధ్యని ఎక్కడికైనా తీసుకెళ్ళి
చెప్పేద్దామని decide అయ్యా...సంధ్య...bye

అని ఫోన్ కట్ చేశాడు..

సంధ్య బయటికొచ్చింది..

ఉదయ్‌ని చూసి.. సంధ్య: ఇక్కడేం చేస్తున్నారు?..లోపలికి రావొచ్చుగా

ఉదయ్: మనకి దేవుడికి కొంచెం workout కాదు..
పెద్ద relation కూడా ఏమీ లేదు

సంధ్య: పిచ్చిపిచ్చిగా మాట్లాడతారు ఏదోటి..

అంటూ ప్రసాదం యిచ్చింది..

నోట్లో వేసుకుని..

ఉదయ్: మీతో ఓ విషయం మాట్లాడాలి..
restaurantకి lunchకి వెళ్దామా..

సంధ్య: ఏంటి… restaurantకి…నీతో..
ఎలా కనిపిస్తున్నాను..
freeగా మాట్లాడుతున్నానని
advantageగా తీసుకుంటున్నావా
యింట్లో వుండనిచ్చాను కదా అని చులకన..

ఉదయ్ tension...

మీ మగాళ్ళంతా యింతే…
చనువిస్తే చాలు over action చేసేస్తారు..
ఏ restaurantకెళ్దాం?

ఉదయ్‌లో relief reaction

-cut to-

| | | |
|---|---|---|
| Sc. 50 | Beach Road | Ext/Day |

Beach Road లో నడుస్తూ..

| | | |
|---|---|---|
| సంధ్యతో.. | ఉదయ్: | actually నాకు చాలా భయమేసింది..<br>నువ్వు పటాపటా తిట్టేస్తుంటే room ఖాళీ<br>చేసేసినట్టు visuals వచ్చాయి..<br>and finally punch యిచ్చావ్ చూడు..<br>ఏ restaurant అని…అబ్బా…too much..<br>అసలు నువ్వు joke cut చేయటం..<br>shock అయ్యా..and you know...<br>యింతకాలం నువ్వొక |
| అని ఉదయ్ hesitate అవుతుంటే... | | |
| ఆగి… | సంధ్య: | ఆ..ఒక? |
| | ఉదయ్: | ఒక |
| | సంధ్య: | ఏంటి? |
| | ఉదయ్: | అదే…కాస్త traditional..<br>simple.. you know.. |
| | సంధ్య: | ఇప్పుడేంటి అలా లేనా.. |
| | ఉదయ్: | అంటే… |
| నవ్వి… | సంధ్య: | పద పద… |

ఉదయ్: బాబోయ్…నువ్వు super formలో వున్నావ్..
actually సంధ్యా..

సంధ్య: నువ్వు ఎక్కువ మాట్లాడతావ్….
లొడలొడలొడ అని

ఉదయ్: I hurt...
అలా అంటే నేను అస్సలు మాట్లాడను

సంధ్య: నువ్వు

ఉదయ్: yes.. చూద్దామా…అస్సలు మాట్లాడను..
game..మనిద్దరిలో ఎవరు ముందు మాట్లాడితే
వాళ్ళు ఓడిపోయినట్టు…
and the game starts now

-cut to-

Sc. 50A Beach Restaurant Ext/Day

| | | |
|---|---|---|
| ఇద్దరు Restaurantలోకి enter అయ్యారు | | |
| MS లాంటి వెయిటర్ వచ్చి.. | MS: | welcome sir.. welcome madam.. table for two? |
| ఉదయ్ అవునన్నట్టు తలూపాడు | | please |
| అని table చూపించాడు | | |
| ఇద్దరూ కూర్చున్నారు.. | | |
| | MS: | water..regular or mineral? |
| ఉదయ్ bottle అని చేత్తో చూపించి సైగ చేశాడు.. సంధ్య వద్దు అని rate చాలా ఎక్కువని సైగలు చేసింది.. | | |
| ఇద్దరినీ చూసి.. | MS: | oh god.. ఇద్దరూ మూగవాళ్ళా.. gods must be crazy.. అన్నీ యిచ్చి audio యివ్వలేదు... menu |

Menu చూపిస్తూ ఈ restaurantలో
యిది super అని యిది
బాగుంటుందని.. అన్నీ సైగల్తో
బెబ్బెబ్బె...అని చెప్తున్నాడు...
మాకు వినిపిస్తుంది అని ఉదయ్ సైగ
చేశాడు

MS: oh sorry.. మా restaurantలో యిది famous

ఉదయ్ ఓకే అని, రెండు అని
order యిచ్చాడు
MS వెళ్ళిపోయాడు

ఉదయ్ సంధ్యని మాట్లాడించడానికి
రకరకాల feats చేస్తున్నాడు..

దూరం నుంచి చూసి.. MS: పాపం..

అనుకున్నాడు..

సంధ్య మాట్లాడట్లేదు...

MS వచ్చి table మీద food పెట్టివెళ్ళాడు
అది తిని గొంతులో ఇరుక్కున్నట్టు over action
చేస్తున్నాడు ఉదయ్

Finalగా పడిపోయినట్టు act చేశాడు
సంధ్య no reaction

| | | |
|---|---|---|
| దూరం నుంచి చూసి.. | MS: | jesus.. why.. why..ఏ...<br>వాళ్ళకి మాటలు రావాలి |
| కింద పడిన ఉదయ్ లేచి.. | ఉదయ్: | నువ్వే గెలిచావ్...ok |
| | సంధ్య: | లొడలొడలొడ... |

MS shock అయ్యి జీసస్‌ని చూశాడు...

-cut to-

Sc. 51 Heroine House Int/Night

రాత్రి 11.00 అవుతోంది
ఉదయ్, సంధ్య scrabble ఆడుతున్నారు..
సంధ్య watch చూసింది

సంధ్య: అమ్మో..late అయిపోయింది..పడుకోవాలి..

అని మధ్యలో వదిలేసి లేచింది..

ఉదయ్: game finish చేసి వెళ్ళండి

సంధ్య: రేపు ఆడదాం..చాలా late అయింది..
మీరు కూడా పడుకోండి

అని వెళ్తుంటే..

ఉదయ్: సంధ్యగారూ...నా మాట వినండి...

సంధ్య వెళ్ళి తలుపేసుకుంది
ఉదయ్ రియాక్షన్...

చిన్న Dissolve...
11.15 అవుతోంది..
ఉదయ్ సంధ్య గది తలుపు కొట్టాడు..
సంధ్య తలుపు తీసి..

సంధ్య: ఏంటి?

ఉదయ్: tankలో నీళ్ళయిపోయాయి..
motor వేసుకోనా?

సంధ్య: వేసుకోండి

అని తలుపేసుకుంది

చిన్న Dissolve...
11.30 అవుతోంది..
ఉదయ్ సంధ్య గది తలుపు కొట్టాడు..

| | | |
|---|---|---|
| సంధ్య నిద్ర మత్తుతో తలుపు తీసి.. | సంధ్య: | ఏంట్రా? |
| | ఉదయ్: | tank నిండిపోయింది..motor off చేయనా..? |
| విసుగ్గా.. | సంధ్య: | ఆపేసేయ్... |

అని టప్‌మని తలుపేసుకుంది

చిన్న Dissolve...
11.45 అవుతోంది..
ఉదయ్ సంధ్య గది తలుపు కొట్టాడు..

| | | |
|---|---|---|
| సంధ్య తలుపు తీసి కోపంతో.. | సంధ్య: | ఏంటి? |
| | ఉదయ్: | ఏదో చెబుదామని వచ్చాను..మర్చిపోయానండి |
| కొంచెం కోపంతో.. | సంధ్య: | irritate చేయకు..పడుకో... |

అని విసురుగా తలుపేసుకుంది

చిన్న Dissolve...
12.00 అవుతోంది..
ఉదయ్ సంధ్య గది తలుపు కొట్టాడు..

| | | |
|---|---|---|
| | సంధ్య: | వాడి పని చెప్తా... |
| అంటూ లేచి చాలా కోపంతో తలుపు తీసింది... ఎదురుగా వున్నాడు ఉదయ్ చూసి... | ఉదయ్: | twelve అయింది...happy birthday |

సంధ్య రియాక్షన్...
Music start అయింది..
సంధ్య hallలోకొచ్చింది..
Switch on చేశాడు ఉదయ్...
Hall fullగా decorate చేసివుంది..
సంధ్య thrill అయింది

ఉదయ్: ఇంతకుముందు మీరు మీ birthday
celebrate చేసుకున్నారో లేదో తెలీదు..
నేను first time celebrate చేస్తున్నాను
కాబట్టి twelve gifts తెచ్చాను..
one for every month...

అని బాక్స్ తీసి...

specially made chocolate almond
cake...తిన్నంత సేపు టేస్ట్ అలా
వుండిపోతుంది...
rose
perfume
...
...
...
...
...
...
...
...

ఉదయ్: ఈ eleven gifts..నా taste ప్రకారం
short and sweet...
twelfth gift..నీ taste ప్రకారం
long lasting...
అది నేనే...
i love you...
life long నీతోనే వుంటా..
నీకిదంతా suddenగా అనిపించొచ్చు..
యిప్పుడే decision చెప్పొద్దు..
beachలో wait చేస్తా...sunset
లోపల వస్తే accept చేసినట్టు అనుకుంటా

అని వెళ్ళిపోయాడు..
Musicalగా సంధ్య రియాక్షన్ మీద
finish అయింది..

-cut to-

Sc. 52 Heroine House Ext/Day

Halfwayలో open చేస్తే...
సంధ్య కొన్ని పేపర్స్‌తో బయటికొచ్చింది...
వెయిట్ చేస్తున్న అభిషేక్, సప్తగిరి
సంధ్య రాగానే లేచారు...
సంధ్య అభిషేక్‌కి పేపర్స్ యిచ్చి కూర్చుంది...
అభిష్‌క్ సప్తగిరికి ఫార్మ్ యిచ్చాడు...
సప్తగిరి ఫిల్ చేస్తున్నాడు...

| | | |
|---|---|---|
| కూర్చుంటూ... | అభిషేక్: | మీరే ఫోన్ చేసి పాలసీ కావాలి<br>రమ్మనడం...నాకింకా నమ్మకం<br>కలగట్లేదు మేడమ్...<br>ఆ రోజు గుళ్లో మీరు<br>తీసుకున్న క్లాస్ అలాంటిది మరి... |
| తలెత్తి సంధ్యతో... | సప్తగిరి | nominee పేరు? |
| | సంధ్య: | ఉదయ్...సెల్ నంబర్...డబుల్ నైన్<br>ట్రిపుల్ నైన్..డబుల్ నైన్ ట్రిపుల్ నైన్... |
| రియాక్టయ్యి... | | |
| | అభిషేక్: | ఆ రోజు ఎవరూ లేరన్నారు...<br>యిప్పుడు ఉదయ్ అంటున్నారు...<br>అంటే...ఈ గ్యాప్‌లో లవ్వా..! |
| | సంధ్య: | మీరు కాస్త వచ్చిన పని చూస్తారా... |

రియాక్టయ్యి...

అభిషేక్: ఈ policyలో ఒక super benefit వుంది... ten thousand worth master health checkup...free...అంటే మీరు కట్టే ten thousand మీకు వచ్చేసినట్టే... అది అయిన వెంటనే పాలసీ మీ చేత్లో వుంటుంది..

అని ఆగి...

మేడమ్...మీది లవ్వే కదా...

సంధ్య సంతకం ఎక్కడ పెట్టాలి...

రియాక్టయ్యి..
అభిషేక్ పెన్ యిచ్చాడు...
సంధ్య పెన్ తీసుకుని సంతకం చేసింది..

-cut to-

Sc. 53 Beach, Roads, Apollo Hospital Ext-Int/Day-Eve

Song 3
ఉదయ్ సంధ్య కోసం wait చేస్తున్నాడు..
ఆమె వస్తుందని చాలా excitedగా వున్నాడు

సంధ్య hospitalకి బయల్దేరుతూ TVS 50 తీసి..
start చేయబోతే... అది start కాలేదు...
బండి వదిలేసి బయటికొచ్చి ఆటో ఎక్కింది..
ఆటో traffic jamలో చిక్కుకుంది

ఉదయ్ సంధ్య వస్తుందా రాదా అనే doubtలో పడ్డాడు..

సంధ్య hospital reach అయ్యింది...
అక్కడ జనం ఎక్కువ వున్నారు...
సంధ్య కూర్చుని wait చేస్తోంది

సూర్యుడు అస్తమించాడు...
సంధ్య రాలేదు...
ఉదయ్ dull అయ్యాడు..
Disappoint అయ్యి వెళ్ళిపోయాడు...
సంధ్య వచ్చి ఉదయ్ కోసం చూసింది..
అతను కనిపించలేదు..
సంధ్య feel అయ్యింది

-cut to-

Sc. 54 Guest House Int/Night

ఉదయ్ తాగుతూ...

కృష్ణుడితో... ఉదయ్: సంధ్య నన్ను love చేయట్లేదురా...

అని తాగేసి...

తనని ఇంప్రెస్ చేయడానికి చాలా ట్రై
చేశాను..
ఎంతో love చేశాన్రా..
గిఫ్ట్ యిచ్చినప్పుడు చాలా thrill అయింది..
కానీ బీచ్‌కి రాలేదు...

అని యింకో పెగే తాగేసి...

ఉదయ్: ఇంక అక్కడుండడం waste...
రేపు morning goodbye చెప్పేసి
వచ్చేస్తా..

-cut to-

Sc. 55, ('A & 'B) Heroine House Ext/Day

Door lock వుందని అభిషేక్ వచ్చేస్తున్నాడు..
ఉదయ్ వచ్చాడు..
అభిషేక్ ఉదయ్‌ని చూశాడు..

అభిషేక్: మీరేనా ఉదయ్...?

అవునని తలూపాడు..

hi...i am abhishek..insurance agent..
సంధ్యగారు policyలో మీ పేరే nomineeగా రాశారు...

ఉదయ్ రియాక్షన్...

కాస్త ఈ పేపర్స్ ఆవిడకిచ్చేస్తారా...

ఉదయ్ పేపర్స్ తీసుకున్నాడు..

thanks..

అని అభిషేక్ out అయ్యాడు...

ఉదయ్ చాలా happyగా కృష్ణుడికి ఫోన్ చేశాడు..

గెస్ట్‌హౌస్‌లో బెడ్ మీద పడుకున్న కృష్ణుడు ఫోన్ తీసుకుని చెవి దగ్గర పెట్టుకున్నాడు..

ఉదయ్: రేయ్...grandగా party organise చెయ్యి..

నిద్రమత్తులో.. కృష్ణుడు ఏమైందిరా..

ఉదయ్: i am so happy...
i must celebrate this moment

అని మాట్లాడుతూ సంధ్య బెడ్‌రూంలోకి
ఎంటరయ్యాడు...ఫస్ట్ టైమ్..
గదిలో సంధ్య చిన్ననాటి ఫోటోలు
చూస్తూ...

vizagలో యింతకుముందు యిలాంటి party
ఎవరూ యిచ్చివుండకూడదు..

Second lineలో call వస్తోంది...
ఉదయ్ ignore చేశాడు...

floating platform arrange చెయ్యి...
helicopterలోంచి పూల వర్షం కురవాలి...

Second lineలో call వస్తోంది...
ఉదయ్ ignore చేశాడు...

i want the best musicians...
i want the best cuisine...

Second lineలో call వస్తోంది...
ఉదయ్ చూశాడు...

రేయ్...Second line..
నేను తర్వాత చేస్తా..

అని call మార్చి..

hello..

-cut to-

Sc. 56 Apollo Hospital Int/Day

ఉదయ్ చేతిలో pencilని టకటక
కొడుతూ wait చేస్తున్నాడు..
అక్కడినుంచి వెళ్తున్న నర్స్‌తో..

ఉదయ్ ఎంద sister...
ఎవడె doctor...

అని tease చేస్తే...
నర్స్ నవ్వుతూ...

నర్స్ coming..coming..

అని వెళ్ళిపోయింది..

surgery gloves తీస్తూ...doctor వచ్చాడు..
ఉదయ్ లేచి నిలబడ్డాడు..

డాక్టర్ మీరేనా సంధ్య nominee....ok...ఆ..
తనూ ఒక insurance policyకి
apply చేసింది..అది reject అయింది..
ఎందుకంటే..master health checkupలో
తనకి lobular carcinoma వుందని
తెలిసింది..

ఉదయ్ రియాక్షన్..
అతనికేమీ అర్థం కావట్లేదు..

immediateగా five lakhs కట్టేసి
admit చేయండి..
తనకి surgery చేయాలి..

| | | |
|---|---|---|
| | ఉదయ్ | నాకర్థం కావట్లేదండి..<br>serious ఏం లేదు కదా... |
| రియాక్షన్ మార్చి..<br>harshగా.. | డాక్టర్ | it is serious...<br>she's going to die.. |
| ఉదయ్ రియాక్షన్... | | త్వరగా ఏదో decision తీసుకోండి..<br>don't waste my time.. |
| అని out అయ్యాడు.. | | |
| RRలో buildup... | | |
| reports యిస్తూ... | నర్స్ | sir...ఎందుకైనా మంచిది..<br>తెలిసిన డాక్టర్ దగ్గర second opinion<br>తీసుకోండి.. |
| ఉదయ్ tranceలోంచి బయటికొచ్చి<br>పరిగెత్తాడు | | |

-cut to-

Sc. 56A Roads, Vizag Ext/Day

ఉదయ్ రోడ్ల మీద desperateగా
పరిగెడుతున్నాడు...

-cut to-

Sc. 57 Nature Cure Centre Ext-Int/Day

ఉదయ్ పరిగెత్తుకుంటూ లోపలికొచ్చాడు
అక్కడున్న compounder దగ్గరికెళ్ళి

Gaspingతో...

ఉదయ్: మావయ్యా...మావయ్యా...ఎక్కడ..

Comp: ఏమైంది సార్...?
ముందు మీరు కూర్చోండి...

కూర్చోబెట్టి...

మంచినీళ్ళు తాగండి..

మంచినీళ్ళు యిస్తూ...

doctorగారు treatmentలో వున్నారు...
పది నిమిషాల్లో వచ్చేస్తారు..

Compounder out అయ్యాడు..

ఉదయ్ గ్లాస్ పట్టుకుని గాస్ప్ చేస్తున్నాడు...
ఉదయ్ మదర్ ఫోటో ఫ్రేమ్‌లో వుంది...
వర్షం మొదలయ్యింది...

**-INTERMISSION-**